కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 02, ఆగస్టు 2026 — 16 పేజీలు




5 తరగతులు.. ఇద్దరు విద్యార్థులు ఒకే టీచర్

మూతబడే స్థాయికి చేరిన సర్కారు బడి

రాజన్నగొల్లపల్లి పాఠశాల తీరు ప్రశ్నార్థకం

2లో





బడుల్లో భద్రతే తొలి ప్రాధాన్యం..!

పరిశుభ్రతపై రాజీ వద్దు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. పాఠశాలలు కేవలం బోధన కేంద్రాలుగానే కాకుండా విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించే బాధ్యతాయుతమైన సంస్థలుగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు, విషజంతువుల బెడద, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యూఆర్ఎస్) స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే రోళ్లవాగు నీరు వృథా!

తక్షణమే రోళ్లవాగుకు షట్టర్లు అమర్చి, లిఫ్టులను ప్రారంభించాలి.. అధికార పక్షం చేతగానితనాన్ని ఎండగట్టిన జీవన్ రెడ్డి, దావ వసం

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని రోళ్లవాగు ప్రాజెక్టును మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి, నీటిపారుదల శాఖ ఈ.ఈ, డి.ఈ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీర్పూర్ మండలంలో నీటి సమస్య తీర్చేందుకు తెలంగాణ ఏర్పడిన తొలి రోజుల్లోనే కేసీఆర్ గారు రోళ్లవాగు నీటి సామర్థ్యాన్ని 0.25 టిఎంసిల నుండి 1 టిఎంసికి పెంచుతూ మంజూరు చేశారని గుర్తుచేశారు.



2లో

రైస్ మిల్లుల మాయాజాలం

సీఎంఆర్ ధాన్యం 87.89 కోట్లు మింగేసిన ఘనులు

అక్రమదారులపై క్రిమినల్ కేసులు!

2లో

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తక్కల్లపల్లి శివారులో గల మూడు రైస్ మిల్లుల యాజమాన్యాలు, ప్రభుత్వం కస్టమ్స్ మిల్లింగ్ కోసం అప్పగించిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి 87.89 కోట్ల రూపాయలకు పైగా నష్టం కలిగించాయని జగిత్యాల రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.



ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

గొల్లపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రం లో రూ.74 లక్షల వ్యయంతో చేపట్టనున్న 33/11 కేవీ విద్యుత్ తీగల షిఫ్టింగ్ 15లో

విద్యుత్ తీగల షిఫ్టింగ్‌కు రూ.2.3 కోట్ల నిధులు – మంత్రి అడ్లూరి

దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



2లో

నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

అడిషనల్ డీసీపీ వెంకటరమణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. శనివారం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రాంనగర్ లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే

రోళ్లవాగు నీరు వృథా!

తక్షణమే రోళ్లవాగుకు షట్టర్లు అమర్చి, లిఫ్టులను ప్రారంభించాలి....

అధికార పక్షం చేతగానితనాన్ని ఎండగట్టిన జీవన్ రెడ్డి, దావ వసం

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని రోళ్లవాగు ప్రాజెక్టును మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి, నీటిపారుదల శాఖ ఈ.ఈ, డి.ఈ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీర్పూర్ మండలంలో నీటి సమస్య తీర్చేందుకు తెలంగాణ ఏర్పడిన తొలి రోజుల్లోనే కేసీఆర్ గారు రోళ్లవాగు నీటి సామర్థ్యాన్ని 0.25 టిఎంసిల నుండి 1 టిఎంసికి పెంచుతూ మంజూరు చేశారని గుర్తుచేశారు. దశాబ్దం గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. పోయిన రబీలోనే గేట్లు అమరుస్తామని చెప్పిన అధికారులు, ఖరీఫ్ వచ్చినా షట్టర్లు వేయడంలో తీవ్ర జాప్యం చేశారని మండిపడ్డారు. "అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం వల్లే ఇన్లెక్సన్ పార్ట్ బ్రీచ్ అయి రోళ్లవాగు నీరంతా దిగువకు ప్రవహించి వృథాగా పోతోంది. దీనికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి బాధ్యత వహించాలి అని అన్నారు. అలాగే గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగానే 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. ఎరువుల కొరత లేకుండా చూస్తూ, యూరియా యాప్‌పై ఉన్న ఆంక్షలను వెంటనే తొలగించాలనీ వాతావరణ శాఖ హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రభుత్వం సన్న వడ్లు వేయమని చెప్పి, ఇప్పుడు నార్లు పెరిగాక ఆరుతడి పంటలు వేయమనడం రైతులను గందరగోళానికి గురిచేయడమేనన్నారు.బీర్పూర్ మండలంలోని కొల్వాయి, మంగేళ, కమ్మనూరు, రేకులపల్లి మరియు ధర్మపురి మండలంలోని ఆరెపల్లి లిఫ్టులను కేవలం ట్రాన్స్‌ఫార్మర్లు లేక నిలిపివేశారని, వాటిని వెంటనే ఆపరేషన్లలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. బీర్పూర్ ప్రాంత రైతులకు రోళ్లవాగు ప్రాణధార వంటిదని పేర్కొన్నారు. గత కేసీఆర్ పాలనలోనే 90 శాతం పనులు పూర్తయినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల నిర్లక్ష్యం వల్ల వర్షపు నీరు నిల్వ కాకుండా వృథాగా పోతోందన్నారు. ఆగస్టులో పూర్తి చేస్తామని ఉత్తర్వులు చూపించడం తప్ప ఆచరణలో గేట్లు బిగించడం లేదని, తక్షణమే షట్టర్లు అమర్చి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు తాటిపర్తి సీకే రెడ్డి, కొలుముల రమణ, మాసర్ది రమేష్, సుమన్, సుభాష్ యాదవ్, సత్యం రావు, జితేందర్ యాదవ్, ముక్క శంకర్, ఆకుల రమేష్, వీరేశ్, ఆకుల రాజిరెడ్డి, తేలు రాజు, రిక్కల ప్రభాకర్, చిక్కుల రవి, చంద్రయ్య, అడేపు తిరుపతి, బర్రె రాజన్న, మల్లారెడ్డి, చెట్ల శేఖర్, అజిత్ రావు, ఏనుగు మల్లారెడ్డి, ముక్క ప్రవీణ్, సయిండ్ల శ్రీనివాస్, బద్దనపల్లి శంకర్, పల్లికొండ శ్రీను, మాసర్ది మహేష్, రాజేందర్ మరియు బీ.ఆర్.ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బడుల్లో భద్రతే తొలి ప్రాధాన్యం..!

పరిశుభ్రతపై రాజీ వద్దు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

మొదటిపేజీ తరువాయి

పరిశుభ్రతే తొలి రక్షణ

పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పాములు, తేళ్లు, దోమలు, ఈగలు వంటి విషజంతువులు, క్రిమికీటకాలు పాఠశాలల్లోకి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రతి అధికారికి ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు.

తాగునీటి నాణ్యతపై రాజీ వద్దు

విద్యార్థులకు అందిస్తున్న తాగునీటి విషయంలో అత్యంత జాగ్రత్త అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీటిని ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా పరీక్షించాలని ఆదేశించారు. నీటి నాణ్యతలో లోపాలు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.

ఆరోగ్యంపై నిరంతర నిఘా

వర్షాకాలంలో జ్వరాలు, వైరల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. మండల, గ్రామస్థాయి అధికారులతో సమన్వయం పెంచుకుని సమస్యలు తలెత్తక ముందే పరిష్కరించాలని చెప్పారు. ఏ చిన్న సమస్యను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని సూచించారు.

డిజిటల్ విద్యతో మెరుగైన ఫలితాలు

విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలను పెంచాలని సూచించారు. సాంకేతికతను వినియోగిస్తూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ నమోదు వందశాతం పూర్తి చేయాలి

విద్యార్థుల ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) నమోదు ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాజరు నమోదు, విద్యా పురోగతి, పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు లేకుండా వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివరాలు సక్రమంగా నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి సమస్యకు ముందస్తు చర్యలే పరిష్కారం

వర్షాకాలంలో పాఠశాలల్లో విద్యుత్ అంతరాయాలు, నీటి నిల్వలు, పైకప్పుల లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు వంటి అంశాలపై ముందుగానే అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమస్యలు వచ్చిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జీసీడీఓ కవిత, మల్లేశం, సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వ మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కేజీబీవీ, యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందుకు అనుగుణంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు.

రైస్ మిల్లుల మాయాజాలం

సీఎంఆర్ ధాన్యం 87.89 కోట్లు మింగేసిన ఘనులు

అక్రమదారులపై క్రిమినల్ కేసులు!

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తక్కల్లపల్లి శివారులో గల మూడు రైస్ మిల్లుల యాజమాన్యాలు, ప్రభుత్వం కస్టమ్స్ మిల్లింగ్ కోసం అప్పగించిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి 87.89 కోట్ల రూపాయలకు పైగా నష్టం కలిగించాయని జగిత్యాల రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.ఈ అక్రమ ఘటనలకు సంబంధించి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. తెలంగాణ స్టేట్ గిడ్డంగులు,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ జగిత్యాల జిల్లా మేనేజర్ అర్రగోవుల జితేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కస్టమ్స్ మిల్లింగ్ కోసం అప్పగించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలతో పాటు, జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమంగా దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైందని అన్నారు.ఈ అక్రమాల్లో మొదటిగా,ఎంఎస్ శ్రీఅభయాంజనేయ సాయి ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ లక్ష్మణ్,కొండ ప్రణీత్‌లు రబీ 2022 23,రబీ 202425,ఖరీఫ్ 202526,రబీ 202526 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 17,355.490 మెట్రిక్ టన్నుల కొరతకు బాధ్యులుగా గుర్తించబడ్డారని, దాని విలువ 43,72,83,834 కోట్లుగా నిర్ధారించబడిందని తెలిపారు. రెండవదిగా, ఎంఎస్ శ్రీ లక్ష్మీ బాలాజీ ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ ఉపేంద్ర,కొండ అరుణ రబీ 202223,రబీ 202425,రబీ 202526 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 15,046.575 మెట్రిక్ టన్నుల కొరతకు బాధ్యులుగా గుర్తించబడగా,దాని విలువ 38,68,24,297 కోట్లుగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మూడవదిగా, ఎంఎస్ శ్రీలక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ అరుణ, కొండ ఉపేంద్ర రబీ 202425 సీజన్‌కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 1,984.720 మెట్రిక్ టన్నుల కొరత ఉన్నట్లు గుర్తించగా, దాని విలువ 5,48,66,989 కోట్లుగా నిర్ధారించబడినట్లు తెలిపారు. ఈ మూడు రైస్ మిల్లుల్లో కలిపి మొత్తం 34,386.785 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం కొరత ఉన్నట్లు గుర్తించబడగా,దాని మొత్తం అంచనా విలువ 87,89,75,120 కోట్లుగా నిర్ధారించబడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలకు సంబంధించి సంబంధిత నిందితులపై చట్టంలోని వర్తించే సెక్షన్ల కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం, ప్రజాధనం లేదా ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరినీ ఉపేక్షించేది లేదని జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ స్పష్టం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

అడిషనల్ డీసీపీ వెంకటరమణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. శనివారం టూ టౌన్ పోలీస్ ల ఆధ్వర్యంలో రాంనగర్ లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణా వల్ల యువత జీవితాలు ఎలా నాశనం అవుతు న్నాయో వివరించారు. కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద కార్యకలా పాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రామ్‌నగర్ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించి జరిమానాలు విధించారు. ప్రజలు అన్ని వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకొ ని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.నేరాల నివారణలో నేను సైతం ప్రాజెక్ట్ కింద ప్రతి కాలనీ, వ్యాపార సముదా యాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను మరింత మెరుగు పరచుకోవచ్చని అధికారులు తెలిపారు.పోలీసులు, ప్రజల మధ్య సంబం ధాలను మరింత బలోపేతం చేయడానికి, కాలనీ వాసులలో భద్రతా భావాన్ని పెంపొందించడానికే ఇటువంటి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డీసీపీ వెంట ఏసీబీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, తిరుమల్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎగ్లల్ లో ఒకేరోజు ముగ్గురు మృతి

గ్రామంలో విషాదం

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం ఎగ్లల్ గ్రామంలో శనివారం ఒకేరోజు ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గడ్డం అనిల్ గౌడ్ (24) అనే యువకుడు జాండీస్ అనారోగ్యంతో మృతి చెందాడు . అలాగే కాతు బండ రామయ్య. పెద్ది ఎల్లవ్వ అనే మహిళా కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామం లో విషాద చాయలు నెలకున్నాయి. ఇది ఇలా ఉండగా శుక్రవారం రాత్రి పల్లి దేవయ్య అనే వ్యక్తి కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాలను మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పరామర్శించి ఓదార్చా రు. నాయకులు ప్రభాకర్. తిరుపతి. సత్తయ్య. పసుల ప్రణయ్. ఎదురు గట్ల అజయ్. హన్మంత్ మృతుల అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

5 తరగతులు.. ఇద్దరు విద్యార్థులు.. ఒకే టీచర్

మూతబడే స్థాయికి చేరిన సర్కారు బడి

రాజన్నగొల్లపల్లి పాఠశాల తీరు ప్రశ్నార్థకం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: సర్కారు బడులను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య తగ్గి పాఠశాల మునుగుడ ప్రశ్నార్థకం అవుతుంది. అందులో భాగంగానే కోనరావుపేట మండలం రాజన్నగొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదే పరిస్థితికి చేరుకుంది. అయితే పాఠశాల ప్రారంభంలో ఏడుగురు విద్యార్థులు ఉండగా ఇందులో ఒకరు ప్రైవేటు పాఠశాలకు వెళ్లగా, మరో నలుగురు విద్యార్థుల కొలనూర్‌లోని ప్రాథమిక పాఠశాలకు వెళుతున్నారు. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదవ తరగతులు ఉండగా కేవలం, మూడో తరగతి చదువుతున్న అక్కతమ్ముడు విద్యార్థులు ఉన్నారు. ఈక్రమంలో వీరికి పాఠాలు భోదించేందుకు ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉండగా ఆ విద్యార్థులు సైతం అప్పుడప్పుడు బడికి వస్తుంటారు. దీంతో విద్యార్థులు రాకపోతే ఉపాధ్యాయుడు ఖాళీగానే కాలక్షేపం చేసి వెళుతుంటాడు. అయితే విద్యార్థులు వచ్చిన రోజు ఉపాధ్యాయుడు పనిమీద వెళితే పాఠశాలకు సెలవు దినం ప్రకటిచడం తప్పదం లేదు. ఇటీవల ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌కు మండల కేంద్రంలో శిక్షణ ఉండగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఉండి వెంట తెచ్చుకున్న మధ్యాహ్నం తిని వెళ్లిపోయారు. ఇలా ఉపాధ్యాయుడు లేకపోయిన, విద్యార్థులు రాకపోయిన పాఠశాల నడవడం ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఇదంతా అధికారుల నిర్లక్ష్యం వల్లనే సాగుతుందని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెపుతున్నారు. ఇలా సర్కారు పాఠశాల ఉనికిని కోల్పతు పాఠశాల మూతబడే స్థాయికి చేరుకుండడంతో గ్రామస్థులు మండిపడుతున్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతబద్ధీకరణ

ఎస్ఐఆర్ గడువు ఈ నెల 10 వరకు పొడిగింపు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతబద్ధీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పోలింగ్ స్టేషన్ల హేతబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్, ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 549 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో వేములవాడ నియోజకవర్గంలో 262, సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. ఎస్ఐఆర్ గడువును ఆగష్టు 10 వ తేదీ వరకు ఎన్నికల సంఘం పొడిగించిందని , జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, ఇప్పటికే జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ 87.42 శాతం పూర్తయిందని వివరించారు . ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదై ఉండరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం6 ద్వారా, అదే నియోజకవర్గం లేదా ఇతర నియోజకవర్గానికి ఓటును బదిలీ (షిఫ్టింగ్) చేసుకోవాలనుకునే వారు ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆగస్టు 17వ తేదీ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ దరఖాస్తులను సమర్పించవచ్చని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి.కుమారి, పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ విభాగం నాయబ్ తహసీల్దార్ రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యం బకాయిలు చెల్లించాలని బీజేపీ ఆందోళన

వేములవాడ తెలంగాణ చౌక్ లో రోడ్డుపై వడ్లు పోసి నిరసన

బిజెపి నాయకుల అరెస్టు.. అస్వస్థతకు గురైన సిరికొండ శ్రీనివాస్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రైతులకు రావాల్సిన ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం వేములవాడలో చేపట్టిన భారీ ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లాలో ఇటీవల వెలుగుచూసిన వడ్ల కుంభకోణం కారణంగా అనేక మంది రైతులకు ఇప్పటికీ ధాన్యం సొమ్ము అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆరోపించిన బీజేపీ నాయకులు, తెలంగాణ చౌక్ సమీపంలో భారీ ధర్నా నిర్వహించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు రావాల్సిన బకాయిలను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు వరి ధాన్యాన్ని రహదారిపై పోసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. తెలంగాణ చౌక్ ప్రాంతమంతా నినాదాలతో మారుమోగగా, ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని, రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఆందోళన కొనసాగుతున్న సమయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ఒక్కసారిగా అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోవడంతో అక్కడ కలకలం రేగింది. వెంటనే స్పందించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను వేములవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. రైతుల సమస్యలపై పోరాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం కార్యకర్తలను ఆందోళనకు గురిచేసింది.మరోవైపు, నిరసన సందర్భంగా తమ కార్యకర్తలపై పోలీసులు అనవసరంగా బలప్రయోగం చేశారని ఆరోపిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంఘటనకు బాధ్యులైన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన గోపి, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలపై పోలీసులు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఆరోపణలపై స్పందించిన డీఎస్పీ శ్రీనివాసులు, ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, వీడియో ఆధారాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రమాదవశాత్తూ వృద్ధురాలు మృతి

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము మళ్ళా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ (80) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేది,ఇటీవ ల సమస్య తీవ్రం కావడంతో శనివారం తెల్ల వారు జామున తన ఇంటి సమీపములో గల దూకి మృతి చెందింది.మృతురాలి పెద్ద కుమారుడు మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు శవ పరీక్ష నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.

బోయిన్ పల్లి కురుమ సంఘం నియామకం

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త) మండల కేంద్రంలో కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షునిగా గుంటి జలంధర్ ఉపాధ్యక్షుడు కోరే కొమరయ్యాధ్యక్షుడు సాంబ కొమురయ్య ప్రధాన కార్యదర్శిగా గుంటి లక్ష్మణ్ సహకార కార్యదర్శి గాటల్లెం రమేష్ కోశాధికారిగా గుంటి మహిపాల్ ప్రచార కార్యదర్శిగా గుంటి అనిల్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులను కుల సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు ఎన్నుకున్నారని తెలిపారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

భూ వివాదంలో ఇరువర్గాలపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లస్మక్కపల్లి పల్లి గ్రామానికి చెందిన గెల్లు శ్రీనివాస్ తండ్రి కొమురయ్య,అదే గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ ల తల్లి తండ్రులు అన్నదమ్ములు.కాగా సర్పంచ్ పెద్దనాన్న కుమారుడు శ్రీనివాస్ అతని భార్య రజితలు తమకున్న భూమిని ఇతరులకు కౌలు ఇచ్చారు. శనివారం కౌలు చేసే వ్యక్తులను భూమిని సాగుచేయకుండా అడ్డుకొంటున్నాడని వెళ్లగా, మాకు పూర్తి భూ హక్కులు కల్గి ఉన్న మాపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని పత్రిక విలేకర్ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా దాడి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గెల్లు శ్రీనివాస్ రజితలు పేర్కొన్నారు.కాగాసర్పంచ్ శ్రీనివాస్ నాకు అందులోని భూమి వాటా రావాలని నిలదీయగా వారే నా పై దాడి చేయడము జరిగిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు

నేరాలు-దారుణాలు

నకిలీ సర్టిఫికెట్‌తో ఉద్యోగం

-అరెస్టు చేసిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:



నకిలీ విద్యార్హత ధ్రువపత్రాన్ని ఉపయోగించి పై స్థాయి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తిని కొత్త పెళ్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లికి చెందిన నలిగేటి తిరుపతి (33) గతంలో ఇతను విఆర్ఏగా పనిచేశాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌పై విధులు నిర్వహిస్తున్నాడు. విఆర్ఏ, విఆర్ఓ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసి, విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల కేటాయింపు చేపట్టిన సమయంలో తిరుపతి నకిలీ డిగ్రీ మెమోను సమర్పించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని పొందాడు. ఇందుకుగాను తిరుపతి డిగ్రీ పూర్తి చేయకపోయినప్పటికీ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే ఉద్దేశంతో తన భార్యకు చెందిన డిగ్రీ లాంగ్ మెమోను ఆధారంగా తీసుకొని, అందులో తన పేరు, తండ్రి పేరు, రోల్ నంబర్ తదితర వివరాలను మార్చి నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమో తయారు చేసుకున్నాడు. నిందితుడు డిగ్రీ లేకపోయినా ఉద్యోగం పొందడంపై అనుమానాలు రావడంతో విచారణ జరిపిన పోలీసులకు వ్యవహారం బయటపడింది.నిందితుడి వద్ద నుండి నకిలీ డిగ్రీ కలర్ జిరాక్స్ మెమోతో పాటు, నకిలీ ధ్రువపత్రం తయారీకి ఆధారంగా ఉపయోగించిన అతని భార్యకు చెందిన డిగ్రీ మెమో జిరాక్స్ ప్రతులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై నమోదు అయిన కేసులో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నట్లు కొత్తపెళ్లి ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

అనారోగ్యం తాళలేక మహిళ ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యలు తాళలేక ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మోతె గ్రామంలో చోటుచేసుకుంది.జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోతె గ్రామానికి చెందిన తోకల సమత గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది.ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె శనివారం ఉదయం సమయంలో తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలికి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మృతురాలి తల్లి ఆర్మూరి లక్ష్మి శ్మరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

మెట్‌పల్లిలో కోనేరులో పడి వ్యక్తి మృతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని కాశీబాగ్ కోనేరులో ప్రమాదవశాత్తు కాలుజారి పడడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రానగర్‌కు చెందిన కాంపల్లి పోశయ్య (57), తండ్రి రాజయ్య, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. శనివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో కాశీబాగ్ కోనేరు వద్ద ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోవడంతో మృతి చెందాడు.మృతుడి కుమారుడు కాంపల్లి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు

సనాతన ధర్మమే మన జీవన విధానం

బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ..



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : ప్రాచీన భారత నాగరికతలోని సనాతన ధర్మమే మన జీవన విధానమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 7వ అనుగ్రహంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేశ్వర శర్మ ప్రవచనం చేస్తూ బ్రహ్మ దేవుడు చెప్పడం వల్ల దీనికి బ్రహ్మ మహాపురాణం అనే పేరు వచ్చిందన్నారు. సనాతన వంశాల ఇతివృత్తాన్ని, భాగవతంలో కొన్ని ఘట్టాలను వ్యాస భగవానులు 132 అధ్యాయాల రూపంలో ఈ బ్రహ్మపురాణం ద్వారా మన జాతికి అందించారన్నారు. బ్రహ్మ లోకంలో జరిగిన చర్చలో బ్రహ్మ దేవుడు వివరించిన ఈ జ్ఞానాన్ని వ్యాస భగవానులు అనుగ్రహించగా, సూతమహర్షి శౌనకాది మహామునులకు తెలియజేసిన విధానమే ఈ పురాణమన్నారు. మానవ జీవన విధానానికి అవసరమైన జ్ఞానాన్ని అందించేవే అష్టాదశ మహా పురాణాలని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు పుల్లూరి గోపాలకృష్ణమూర్తి, ఎల్లంకి శ్రీధర్ దంపతులు గురు వందనం చేయగా, సమితి సాంస్కృతిక కార్యదర్శి భోగ శ్రీధర్ గురు పరిచయం చేశారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, వైశ్య సంఘ కార్యదర్శి చౌదరి సూర్యకాంత్, కోశాధికారి ఎలిమి బుచ్చన్న, నిర్వాహకులు చిదురాల నారాయణ, మంచాల రాజలింగం, దొంతుల సుందర వరదరాజన్, గుండేటి భృగుమహర్షి, ఓటారి చిన్న రాజన్న, రుద్ర సుధాకర్, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, శక్కరి సతీష్, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలో ఐలాపూర్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, అలాగే తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని ఎంపీడీవో వోదె లరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామకృష్ణ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్ రీచార్జ్ పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్లు వంటి నీటి సంరక్షణ పనులను ప్రజలభాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. రైతులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకుని పంట నష్టాలను తగ్గించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్ సౌమ్య,ఏఈఓ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

మాదాపూర్ ఎక్స్ రోడ్డుపై

హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కృషితో కోరుట్ల మాదాపూర్ ఎక్స్ రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజల రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుట్ల మాదాపూర్ పూర్ ఎక్స్ రోడ్డులో వర్షాకాలంలో వెంటెడ్ కాజ్‌వేపై వరద నీరు ప్రవహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. అక్కడ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి పంపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. తీ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ రోడ్లు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసి, సుమారు రూ.17 కోట్ల అంచనా వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదనలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ చేసిన విజ్ఞప్తిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఈ రహదారి విబీ63ను కోరుట్ల -రాయికల్ రహదారితో అనుసంధానించే కీలక మార్గమని పేర్కొన్నారు.. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రభుత్వం దృష్టి సారించేలా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ హై లెవల్ బ్రిడ్జికి త్వరలోనే పరిపాలనా అనుమతులు లభించి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు..

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

ముందస్తు దోస్తుల దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వాసవి కళ్యాణ భవనంలో దోస్తుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వేలుగూరి భాగ్య, సెక్రటరీ చిట్టిమల్లి గౌతమి, ఉపాధ్యక్షురాలు ముక్క మోనిక, కోశాధికారి ఏనుగురి మాధవి, వనిత క్లబ్ సభ్యులందరూ మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంతను శాలువాతో సన్మానించి ముందస్తు దోస్తుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, నాయకులు బట్టు హరికృష్ణ, రవీందర్, చిట్టిమిల్లి రంజిత్ గుప్తా, వాసవి వనిత క్లబ్ మహిళలు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

కథలాపూర్, ప్రభాతవార్త :



కథలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ మాట్లాడుతూ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు విటమిన్లు మినరల్స్ కొవ్వు ప్రోటీన్లు తల్లిపాలలోని అధికంగా ఉంటాయని, తల్లిపాలలో యాంటీబయాటిక్ ఇవి డయేరియా, నిమోనియా చెవి ఇన్ఫెక్షన్లు అలర్జీల నుండి బిడ్డను సంరక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఉపసర్పంచ్ చెట్ పల్లి ప్రసాద్,వార్డ్ సభ్యులు దేవేందర్, లాస్యయ్య, వాణి సూపర్వైజర్ మేడం హైమది అంగన్వాడీ టీచర్లు శారద, రాజేశ్వరి, జలజ, ఆశా వర్కర్లు దేవిక, దివ్య, సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



భీమారం మండల నూతన తహసీల్దార్‌గా కోట వసంత

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల నూతన తహసీల్దార్‌గా కోట వసంత బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన కటుకం వరంధన్ పదవీ కాలం ముగియడంతో శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో నియమితులైన కోట వసంత శనివారం భీమారం తహసీల్దార్ కార్యా లయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన అధికారిణికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కోట వసంత ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, గిరిదవార్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, జీపీవోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వరద కాలువ నీటి విడుదల పట్ల హర్షం

కథలాపూర్, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాలతో పాటు బాల్కొండ నియోజకవర్గానికి చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ఉపయోగపడే వరద కాలువకు నీటిని విడుదల చేసిన సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున వరద కాలువ వద్దకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు చేరుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాతి అని, ఉచిత విద్యుత్ ను అందించడంతోపాటు వరద కాలువ లాంటి వరప్రదాయిని ని మన తెలంగాణ ప్రాంతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించారని దాని ద్వారా ఇప్పుడు వర్షాభావ పరిస్థితులలో కూడా రైతులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులు రాత్రి విద్యుత్ అధికారుల సమన్వయంతో శనివారం ఉదయం ఎల్లంపల్లి నీటిని రాంపూర్ పంప్ హౌస్ ద్వారా విడుదల చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు యండి రేహాన్, సోషల్ మీడియా వారియర్ పబ్బ శ్రీనివాస్, గడ్డం స్వామి రెడ్డి, ఎండి మోబిన్, ఏ ఎం సి డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి,మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, లింగారావు, శంకర్, లోక నర్సారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, అంగ మహేష్, తిరుపతి రెడ్డిలతో పాటు మండలంలోని పలువురు రైతులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాకతీయ టెక్నో పాఠశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

పసుపు రంగు విశిష్టతను తెలిపేలా యెల్లో కలర్ డే వేడుకలు

స్నేహం ఎన్నటికీ విడదీయలేని పవిత్రమైన బంధం

శ్రీ కాకతీయ టెక్నో పాఠశాల కరెస్పాండెంట్ వెలిశోజు శ్రీధర్

చిన్నారులను అలరించిన వినూత్న కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని శ్రీ కాకతీయ టెక్నో పాఠశాలలో స్నేహితుల దినోత్సవం, యెల్లో కలర్ డే వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ వెలిశోజు శ్రీధర్ మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడానికి గల ప్రాముఖ్యతను వివరించారు. మానవ జీవితంలో ఎవరితోనూ పంచుకోలేని ఎన్నో విషయాలను ఒక్క నిజమైన స్నేహితుడితో మాత్రమే స్వేచ్ఛగా పంచుకుంటామని తెలిపారు. మన కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, మనం ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడు హృదయపూర్వకంగా సంతోషపడేవాడే నిజమైన స్నేహితుడని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పసుపు రంగు విశిష్టత గురించి వివరిస్తూ.. పసుపు రంగు సంతోషానికి, ఆనందానికి, శుభానికి



సంకేతమని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ చిన్నతనంలో పాఠశాల స్థాయిలో ఏర్పడే స్నేహం జీవితకాలం గుర్తుండిపోతుందని చెప్పారు. స్నేహం అనేది ఎన్నటికీ విడదీయలేని ఒక పవిత్రమైన బంధమని పేర్కొంటూ తన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రీ ప్రైమరీ చిన్నారులకు పసుపు రంగులో ఉండే వివిధ రకాల వస్తువులను, బొమ్మలను చూపిస్తూ వాటి ఉపయోగాలు, ప్రాధాన్యత గురించి వివరంగా తెలియజేశారు. చిన్నారులు పసుపు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పీ-కే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

మణుగూరు పీ-కే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయించాలని, జెన్‌కోను వేలంపాట ప్రక్రియలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సింగరేణి మనుగడ, కార్మికుల ఉపాధి, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని సంఘం నాయకులు స్పష్టం చేశారు.శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలు సింగరేణి కార్మికుల ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. పీ-కే-2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి భవిష్యత్తుకు అత్యంత కీలకమైందని, వేలాది మంది కార్మికుల ఉపాధి ఈ బ్లాక్‌పై ఆధారపడి ఉందన్నారు.ఈ బ్లాక్‌ను ఇతర సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమని వారు ఆరోపించారు. జెన్‌కో పేరుతో వేలంపాటలో ప్రవేశపెట్టి చివరకు ప్రైవేట్ సంస్థలకు మార్గం సుగమం చేసే



ప్రయత్నాలను ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. సింగరేణికి తగిన బొగ్గు నిల్వలు అందకపోతే ఉత్పత్తి తగ్గడంతో పాటు భవిష్యత్తులో కార్మికుల ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణిని బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తూ, మరోవైపు కీలక బొగ్గు బ్లాక్‌ల విషయంలో అనిశ్చితి కొనసాగించడం సరికాదన్నారు. పీ-కే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే కార్మికులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె. వెంకటేష్, ఎస్. నర్సింగ్‌రావు, కె. బీరయ్య, ఎ. ప్రభాకర్, ఎం. రాజనర్సు తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు, వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సూచించారు. శనివారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ గతంతో పోలిస్తే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని తెలిపారు. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. సేవల ప్రమాణాన్ని మరింత పెంచేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను నిరంతరంగా కొనసాగించాలని, శస్త్రచికిత్సలకు అవసరమైన



ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతి, అత్యవసర మందుల కొనుగోలు, స్పెషలిస్ట్ వైద్యుల నియామకం, ఆరోగ్యశ్రీ బడ్జెట్ సమకూర్చడం, నూతన భవనంలో సీటీ స్కాన్ యంత్రం ఏర్పాటు వంటి అంశాలపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 36 వారాలు దాటిన గర్భిణులను ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించకుండా ఆసుపత్రిలో చేర్చుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు బార్ అసోసియేషన్ సభ్యుల వినతి

ధర్మపురి,ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టు భవనాల సముదాయానికి అదనంగా ఫ్యామిలీ కోర్ట్, అదనపు మున్సిఫ్ కోర్టు మంజూరయ్యాయని, వాటి భవన నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరుతూ, జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. మంజూరైన కోర్టులకు భవనిర్మానాలు త్వరగా నిర్మిస్తే జిల్లా ప్రజలకు కేసుల పరిష్కార విషయంలో సౌకర్యంగా ఉంటుందని మంత్రికి వివరించారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ,ఇట్టి విషయాన్ని అర్థిక,



ఓదెల మల్లన్న ను దర్శించుకున్న కేంద్ర ఉన్నతాధికారి

ఆలయ అభివృద్ధికి సహాయం చేస్తా

పరికిపండ్లనరహరి

ఓదెల,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని కేంద్ర గ్రామీణ అభివృద్ధి,భూ వనరుల శాఖ జాయింట్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి శనివారం సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, అధికారులు, ప్రధాన అర్చక బృందం వేద మంత్రాలతో స్వాగతం పలికాను స్వామివారిని దర్శించుకుని స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేంద్ర ఉన్నతాధికారి పరికిపండ్ల నరహరి కి ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన పరికిపండ్ల నరహరి కి వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు కేంద్ర ఉన్నతాధికారి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య అలాగే వారి కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు వారు ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం రూమ్స్ నిర్మిస్తున్న సందర్భంగా అందులో నా వంతుగా నేను ఒక రూమ్స్ నిర్మిస్తానని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పుల శ్రావణ్ కుమార్, కొండ శ్రీనివాస్ గౌడ్, జిలక రవీందర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు పరిష రమేష్, కాంట్రాక్టర్ నారాయణ, ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు తీర్థాల కుమారస్వామి, చాతల కుమార్, మెరుగు రంగన్న, క్యాతం మల్లేశం, నర్సింగం వివిధ గ్రామాల నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు లేవు

చేతనైతే నిరూపించు సురేష్ రెడ్డికి కాంగ్రెస్ సవాల్

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో అవినీతి అక్రమాలు జరిగాయి అని బిజెపి పార్టీ చెందిన గొట్టెముక్కల సురేష్ రెడ్డి చేతనైతే గ్రామాలకు వచ్చి నిరూపించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. శనివారం మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు రైతులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో హమాలీలతో అలాగే నిర్వాహకులతో గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండానే సజావుగా కొనుగోలు సాగించారని రైతులకు డబ్బులు కూడా సకాలంలో అకౌంట్లో చేరినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రూపు నారాయణ పేటకు చెందిన రైతులు అంగిడి తిరుపతి, జీ రమేష్ , బొంగోని నారాయణ లు మాట్లాడుతూ తమ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు జరిగేటట్లు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో రైతులకు అన్ని విధాలా న్యాయం చేస్తూ కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి రైతులకు అండగా నిలిచారని అవగాహన లేక ఆసత్యాల ప్రచారం చేసిన బిజెపి నాయకుడు గుట్టముక్కల సురేష్ రెడ్డి తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి,మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,పేట సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్, అంకం రమేష్, నీర్ల శ్రీనివాస్, రెడ్డి రజినీకాంత్, జిలుక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



గంగనాల ప్రాజెక్టు ప్రత్యేక తూము

డీ29 కెనాల్‌కు షట్టర్లు బిగించాలని మంత్రులకు వినతి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: పోచంపాడు (ఎస్ఆర్ఎస్పీ) ప్రాజెక్టును సంద ర్శించిన రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులను మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి గంగనాల ప్రాజెక్టు, డీ29 కెనాల్‌కు సంబంధించిన సమస్యలపై వినతిపత్రం అంద జేశారు. గంగనాల ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి, ఆ ప్రాజెక్టు పరిధిలోని వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మొగిలిపేట గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పైప్‌లైన్ ఏర్పాటు కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా, డీ29 కెనాల్‌కు షట్టర్లు బిగించి నీటి వృథాను నివారిస్తూ రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. ఈ అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా



మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, వెంకటగిరి, బైండ్ల శ్రీకాంత్, సోల్లు ముత్యం రెడ్డి, విష్ణు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లంపల్లి నీటి విడుదలపై స్పందించిన మంత్రి ఉత్తమ్‌కు జువ్వాడి కృతజ్ఞతలు

వరద కాల్వకు రివర్స్ పంపింగ్ ద్వారా నీటి విడుదలతో

మూడు నియోజక వర్గాల రైతులకు ఊరట

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: ఎల్లంపల్లి జలాశయం నుంచి రాంపూర్ పంప్ హౌస్ ద్వారా వరద కాల్వకు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని విడుదల చేసిన రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల క్రితం బాల్కొండ, వేములవాడ, కోరుట్ల నియోజకవర్గాలకు చెందిన సుమారు 500 మంది రైతులు ఎల్లంపల్లి నీటిని విడుదల చేయాలని జువ్వాడి నర్సింగ్‌రావును కోరగా, ఆయన వెంటనే స్పందించి జిల్లా మంత్రి అడ్లూరి



లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బాల్కొండ కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్ రెడ్డితో సమన్వయం చేసి ఈ విషయాన్ని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఎల్లంపల్లి నుంచి వరద కాల్వకు నీటిని విడుదల చేయడంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూ రిందని జువ్వాడి నర్సింగ్‌రావు పేర్కొన్నారు. ఈ నీటి విడుదల వల్ల వేములవాడ, కోరుట్ల, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో భూగర్భ జలాల మట్టం పెరిగి, రైతులకు సాగునీటి పరంగా మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పాతికేళ్ల ఉద్యోగానికి పట్టాభిషేకం

విష్ణువర్ధన్ రాజుకు ఘన సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి విష్ణు వర్ధన్ రాజ్ విద్యుత్ సంస్థ లో వివిధ సబ్ స్టేషన్ లలో ఆపరేటర్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 327 కార్మిక సంఘం యూనియన్ నాయకులు ఘన సన్మానం చేశారు అనంతరం 327 యూనియన్ అధ్యక్షులు హరిప్రసాద్ మాటా డుతూ విష్ణువర్ధన్ వివిధ సబ్ స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహించి రైతులకు వినియోగదారులకు సేవలందించడంలో సఫల మయ్యారని పై అధికారుల మన్ననలు పొందాడని తోటి ఉద్యోగులతో స్నేహంగా ఉండేవాడని రాబోయే రోజుల్లో మరింత అంకితభావంతో విధులు



నిర్వహించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని వారు పేర్కొన్నారు ఉత్తమ ఉద్యోగిగా వినియోగదారులకు సేవలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాల్ నరహరి జలపతి శివ లక్ష్మణ్ వెంకటేష్ దిలీప్ శ్రీనివాస్ దేవేందర్ రాజు విష్ణు తదితరులు పాల్గొన్నారు

నిజాయతీ చాటుకున్న వ్యాపారి కి సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ : వెంపల్లి గ్రామానికి చెందిన తోట పె ద్దరాజరెడ్డి మల్లాపూర్ మండల కేంద్రంలోని సంతోష్ కిరాణా దుకాణంలో శుక్రవారం 10 గ్రాముల బంగారాన్ని పోగొట్టుకున్నారు.దాన్ని గుర్తించిన సంతోష్.. ఉదారత తో పెద్దరాజరెడ్డికి బంగారాన్ని తిరిగి ఇవ్వడంతో అతడిని మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అప్రైజర్ ఉపాధ్యక్షులు తిప్పర్తి రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు ఇబ్రహీంపట్నం విద్యార్థి ఎంపిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

స్థానిక జెడ్పీహెచ్ఎస్, ఇబ్రహీంపట్నం పాఠశాలలో చదువుతున్న ఎస్సీ వసతి గృహ విద్యార్థి బి. జశ్వంత్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. గత నెల 24న జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-16 బాలుర జావెలిన్ త్రో విభాగంలో జశ్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు హనుమకొండలోని యూఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో కూడా జశ్వంత్ విశేష ప్రతిభ కనబర్చి జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజన్న మాట్లాడుతూ, జశ్వంత్ సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పతకం సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. రాజును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. .



మెట్‌పల్లి వార్త

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామపంచాయతీ ఆవరణంలో అంగన్వా డి టీచర్స్ ఆధ్వర్యంలో ఆగస్టు మాసంలో ప్రతి ఏటా నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ కనుముల వెంకటేష్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి తల్లిపాలు ఎంతగానో దోదపడతాయని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివరించారు అనంతరం వచ్చిన గర్భిణీ స్త్రీలకు. బాలింతలకు బాలామృతం కోడిగుడ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట గంగారెడ్డ, పంచాయతీ కార్యదర్శి సురేష్ , శైలజ ఏఎన్ఎం కోమల. అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ,జమున, పద్మావతి ఆశా కార్యకర్తలు శారద, రాణి పాలక వర్గ సభ్యులు గర్భిణులు బాలింతలు పిల్లలు ప్రజలు పాల్గొన్నారు.

ఐ సి టి ఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిపాల వారోత్స వాల కార్యక్రమం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కావడం జరిగింది. శనివారం నుండి ఏడో తారీఖు వరకు ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా శనివారం మెట్టుపల్లి పట్టణం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల బేయర్షాబా మిషన్ హాస్పిటల్ లో గర్భిణీలకు తల్లులకు సిడిపిఓ పద్మ మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రు పాలు పట్టించాలి పిల్లలకు ఫీడింగు ఎలా ఇవ్వాలి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి ఇతర ఎలాంటి పదార్థాలు బిడ్డ కు పెట్టకూడదు తల్లి పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని తల్లులకు ,గర్భిణీలకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ ఏఫ్సిబా ,సూపర్వైజర్ ప్రతిభ ,అంగన్వాడీ టీచర్స్ పద్మ ,లక్ష్మి, నజీమా, వనజ సుమ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ బోనాలు గోరింటాకు వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలంలోని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా బోనాలు గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషాధారణలో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బోనాల పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు తుంగూరి సురేష్, సుంచుల నరసయ్య, శివరాం ,విష్ణు, రమేష్ ,సాజిద్ విక్రం ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

కోర్టు భవన నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని, పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సిరిసిల్లలో పర్యటించిన ఆయన, స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహంలో జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి. పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె ల నుండి పుష్పగుచ్ఛాలు స్వీకరించి ఘన స్వాగతం అందుకున్నారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు రూ.82 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న నూతన కోర్టు సముదాయ భవన నిర్మాణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పురోగతి, పూర్తయిన మరియు మిగిలిన పనుల వివరాలను



ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయానికి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి. లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి. మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా విపత్తు నిర్వహణ శిక్షణ ముగింపు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

విపత్తుల వేళ ప్రాణరక్షణే ధ్యేయంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పదిహేడవ పోలీస్ బెటాలియన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది.తెలంగాణ ప్రత్యేక పోలీసు పదిహేడవ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలు, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణపై పూర్తి అవగాహన ఉంటేనే క్షేత్రస్థాయిలో నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న మెళకువలను విధి నిర్వహణలో సమర్థవంతంగా ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సిద్ధిపేట పోలీసు కమిషనరేట్‌కు చెందిన ముప్పై ఒక్క మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కమాండెంట్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.మూడు రోజుల పాటు సాగిన



ఈ శిక్షణ శిబిరంలో వరద సహాయక చర్యలు, రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స, బాధితుల సురక్షి త తరలింపు అలాగే విపత్తు నిర్వహణలో ఆధునిక పద్ధతులపై నిపుణులు సిద్ధాంతపరమైన, ఆచరణాత్మక శిక్షణ అందించారు. ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా పోలీసు సిబ్బంది ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా, వేగంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని సంతరించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమాండెంట్ సంజీవ్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శిక్షణ పొందిన సిబ్బందిని అభినందించారు.

వాణినికేతన్ పాఠశాలలో
ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలలో శనివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో పోచమ్మ చిత్రపటం వద్ద శనివారం పూజలు నిర్వహించారు.సాంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన విద్యార్థినిలు పోచమ్మ బోనాలు ఎత్తుకున్నారు.డప్పు చప్పుళ్ళు,పోతరాజుల విన్యాసాల మధ్య బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను పాఠశాలలో నిర్వహించడం గర్వకారణం అన్నారు.పిల్లలకు



చదువుతోపాటు సాంప్రదాయాలు,ఆచారాలపై అవగాహన కల్పించాలని లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.బోనాల పండుగ ఐక్యమత్యానికి,సంస్కృతికి నిదర్శనం అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సి పల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు సుమంగళి,శోభ, మహాలక్ష్మి,లావణ్య, సునంద,మోనిక,కళ్యాణి,శమిమా,రేణుక, జలజ,శాంత, పద్మ, స్వాతి,వెంణుక, సునీత, ఉష,శ్రీనివాస్,రాజు,సంతోష్,రమేష్,రాజు,తిరుపతి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరం

గంభీరావుపేట,ప్రభాతవార్త:

ముర్రు పాలు పుట్టిన బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల అన్నారు. శనివారము గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6 నెలల వరకు పట్టించాలని తద్వారా పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి తల్లిపాల ప్రాముఖ్యత కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎం ప్రవీణ, రాణి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సిద్దేశ్వరి ఆశా వర్కర్స్ సుమలత, జ్యోతి లతోపాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాలో
పోలీసు యాక్ట్ అమలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పోలీసు యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల పాటు (ఆగస్ట్ 1 నుండి ఆగస్ట్ 31 వరకు) జిల్లావ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈ నిబంధనల ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు మరియు సమావేశాలు నిర్వహించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా డీజే ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు వెల్లడించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చే ఏ విధమైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు యంత్రాంగానికి అన్ని వర్గాల ప్రజలు, సంఘాల నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్ల వార్త



శుభోదయ పాఠశాలలో మెహందీ వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహందీ వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మైలాకును కాళ్లకు, చేతులకు పెట్టుకోవడం వల్ల సూక్ష్మజీవుల భారీ నుండి కాపాడుకోవచ్చని అన్నారు.చర్మ రక్షణకు, సౌందర్యానికి మెహందీ చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.శరీరంలో ఉన్న వేడిని తీసేసి శరీరం చల్లగా ఉండేందుకు దోహ పడుతుందన్నారు.మెహందిని శుభకార్యాలలో చాలా ఇష్టంగా అందరూ పెట్టుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో 8వ వార్డులో రూ. 3 లక్షలతో వేసిన బోరు మోటర్ ను శనివారము గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ ప్రారంభించారు. వార్డుల వారిగా నీటి కొరత తీర్చడమే లక్ష్యమన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన బోరుకు మోటర్ పంప్ సెట్ బిగించి వార్డులోని పలు ప్రాంతాలకు నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు, సుంకరి ప్రశాంత్, దేవసాని కృష్ణ, గ్యార దేవరాజు, ఏగ దండి స్వామి, ఎగదండి అర్జున్, హాస్టల్ వార్డెన్ గాదం భూదేవి లతోపాటు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి సర్పంచ్ ప్రేమ్ భోజనం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.నాణ్యత విషయంలో రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.పిల్లల ఆరోగ్యం, విద్య,సంక్షేమమే గ్రామపంచాయతీ ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,ఫీల్డ్ ఆఫీసర్ తిరుపతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



ప్రభుత్వ వైఫల్యంతోనే రోళ్లవాగు నీరు వృథా!

-తక్షణమే రోళ్లవాగుకు షట్టర్లు అమర్చి, లిఫ్టులను ప్రారంభించాలి

-అధికార పక్షం చేతగానితనాన్ని ఎండగట్టిన జీవన్ రెడ్డి దావ వసంత

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని రోళ్లవాగు ప్రాజెక్టును మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి, నీటిపారుదల శాఖ ఈ.ఈ, డి.ఈ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీర్పూర్ మండలంలో నీటి సమస్య తీర్చేందుకు తెలంగాణ ఏర్పడిన తొలి రోజుల్లోనే కేసీఆర్ గారు రోళ్లవాగు నీటి సామర్థ్యాన్ని 0.25 టిఎంసిల నుండి 1 టిఎంసికి పెంచుతూ మంజూరు చేశారని గుర్తుచేశారు. దశాబ్దం గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. పోయిన రబీలోనే గేట్లు అమరుస్తామని చెప్పిన అధికారులు, ఖరీఫ్ వచ్చినా షట్టర్లు వేయడంలో తీవ్ర జాప్యం చేశారని మండిపడ్డారు. "అధికారుల నిరక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం వల్లే ఇన్సెక్సన్ పార్ట్ బ్రీచ్ అయి రోళ్లవాగు నీరంతా దిగువకు ప్రవహించి వృథాగా పోతోంది. దీనికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి బాధ్యత వహించాలి అని అన్నారు. అలాగే గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగానే 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. ఎరువుల కొరత లేకుండా చూస్తూ, యూరియా యాప్‌పై ఉన్న ఆంక్షలను వెంటనే తొలగించాలనీ వాతావరణ శాఖ హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రభుత్వం సన్న వడ్లు వేయమని చెప్పి, ఇప్పుడు నార్లు పెరిగాక ఆరుతడి పంటలు వేయమనడం రైతులను గందరగోళానికి గురిచేయడమేనన్నారు. బీర్పూర్ మండలంలోని కొల్వాయి, మంగేళ, కమ్మనూరు, రేకులపల్లి మరియు ధర్మపురి మండలంలోని ఆరెపల్లి లిఫ్టులను కేవలం ట్రాన్స్ ఫార్మర్లు లేక నిలిపివేశారని, వాటిని వెంటనే ఆపరేషన్లలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. బీర్పూర్ ప్రాంత రైతులకు రోళ్లవాగు ప్రాణధార వంటిదని పేర్కొన్నారు. గత కేసీఆర్ పాలనలోనే 90 శాతం పనులు పూర్తయినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిరక్ష్యం వల్ల వర్షపు నీరు నిల్వ కాకుండా వృథాగా పోతోందన్నారు. ఆగస్టులో పూర్తి చేస్తామని ఉత్తర్వులు చూపించడం తప్ప ఆచరణలో గేట్లు బిగించడం లేదని, తక్షణమే షట్టర్లు అమర్చి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు తాటిపర్తి సీకే రెడ్డి, కొలుముల రమణ, మాసర్ధి రమేష్, సుమన్, సుభాష్ యాదవ్, సత్యం రావు, జితేందర్ యాదవ్, ముక్క శంకర్, ఆకుల రమేష్, వీరేశ్, ఆకుల రాజిరెడ్డి, తేలు రాజు, రిక్కల ప్రభాకర్, చిక్కుల రవి, చంద్రయ్య, అడేపు తిరుపతి, బర్రె రాజన్న, మల్లారెడ్డి, చెట్ల శేఖర్, అజిత్ రావు, ఏనుగు మల్లారెడ్డి, ముక్క ప్రవీణ్, సయింట్ల శ్రీనివాస్, బద్దనపల్లి శంకర్, పల్లికొండ శ్రీను, మాసర్ధి మహేష్, రాజేందర్ మరియు బీ.ఆర్.ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాల్మీకి ఆవాసంలో బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వ సందడి

గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న "మై విలేజ్ షో" టీం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:



ప్రముఖ సినీనటి, బిగ్ బాస్, మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ వాల్మీకి ఆవాసంలో సందడి చేశారు. సేవాభారతి వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శనివారం నిర్వహించిన గోరింటాకు వేడుకల్లో మై విలేజ్ షో టీం సభ్యులు గంగవ్వ, చందు పాల్గొని మహిళలతో కలిసి సందడి చేశారు. ఆషాడ మాసంలో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గోరింటాకు వేడుకల్లో భాగంగా గోరింటాకును చెట్టు నుండి సేకరించి సాంప్రదాయ బద్ధమైన పాటలు పాడుతూ ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా గంగవ్వ మాట్లాడుతూ తన ఊరిలో మహిళలందరితో కలిసి ఆషాడ మాసం ప్రారంభంలోనే గోరింటాకును పెట్టుకున్నామని, ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయమని ప్రతి ఒక్కరు మన ఆచారాలను పాటించాలని సూచించారు. న్యాయవాది భీమనాతిని ఉమాదేవి మాట్లాడుతూ భారతీయులు నిత్యం పాటించే ఆచారాలు, సాంప్రదాయాలు, పండగలు శాస్త్రీయమైనవని, ఆచారాల పట్ల అవగాహన లేక కొంతమంది వీటిని మూఢనమ్మకాలుగా భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, తన కుటుంబాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలదేనిని తెలిపారు. కుటుంబ వ్యవస్థ దెబ్బ తినడం వల్ల నేడు సమాజంలో అనేక నేరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రశాంత రావు, భీమనాతిని ఉమాదేవి, సేవా భారతి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రీనివాస్, సంపూర్ణ చారి, మధుకర్, సత్యం, గంగాధర్, స్వప్న, స్రవంతి, కవోష్ణ, కవిత, అశోక్ పాల్గొన్నారు.

జగిత్యాలలో గంగమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ

జగిత్యాలటౌన్, ప్రభాతవార్తజగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగ పుత్ర సంఘం సభ్యులు శుక్ర వారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. భక్తిశ్రద్ధల మధ్య కొబ్బ రికాయ కొట్టి జాతర వేడుకలను



ప్రారంభించారు. గంగపుత్రులు తమ సంప్రదాయ వృత్తికి ప్రతీకగా చేపలు పట్టే పెద్ద వలను ప్రత్యేకంగా అలంకరించి ప్రదర్శించగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని భక్తి గీతాల నడుమ ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు. ర్యాలీ ప్రధాన రహదారుల గుండా సాగుతూ డీజే సౌండ్స్, డప్పు కళాకారుల విన్యాసాలు, సంప్రదాయ నృత్యాలతో సందడి చేసింది. అలాగే చేపల వేటలో ఉపయోగించే పరికరాలు, సంప్రదాయ చేపల వేట విధానాలను ప్రతిబింబించే ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల జాతర పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అమ్మవారికి పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాజీ మంత్రి రాజేష్ గౌడ్‌ను కలిసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:మాజీ సీనియర్ మంత్రి,తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిసెల రాజేశం గౌడ్‌ను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఇటీవల రాజేశం గౌడ్‌కు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో,దత్తాత్రేయ స్వయంగా వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ ప్రజాసేవలో మరుగ్గా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ దత్తాత్రేయ శుభాకాంక్షలు తెలిపారు. కాగా,తన ఆరోగ్యం గురించి ఆరా తీసి, ప్రత్యేకంగా వచ్చి పరామర్శించినందుకు బండారు దత్తాత్రేయకు రాజేశం గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



జగిత్యాల వార్త



కేడీసీసీ బ్యాంక్ నూతన అధికారులకు అభినందనలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జగిత్యాల శాఖ నూతన బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మార్కండేయ, డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ వేణుగోపాల్ రావు ను జగిత్యాల పిఎసిఎస్ చైర్మన్,పిఎసి పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి హృదయపూర్వక స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాల కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ పరిధిలోకి జగిత్యాల,కల్లెడ,సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వస్తాయని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు సొసైటీల అభివృద్ధికి, రైతులకు,బ్యాంక్ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీల కార్యదర్శులు గాజెంగి వేణు,జజాలా శేఖర్,లైశెట్టి శివకుమార్,బ్యాంక్ సిబ్బంది రాజేష్, నవీన్,అజయ్,నారాయణ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన గోశాల ఆధ్యాత్మిక క్షేత్రంలో గోపూజ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోని శాంతి నగర్‌లో శ్రీ సుదర్శన గోశాల ఆధ్యాత్మిక క్షేత్రంలో శుక్రవారం గోపూజ భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావ్యవస్థాపకాచార్య శ్రీ మాన్ శ్రీ జగన్నాథం చక్రపాణి ఆచార్య స్వామి మాట్లాడుతూ సమస్త లోకానికి క్షేమం జరగాలని పాడి పంటలు విశేషంగ వృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమములో మాతలు భక్తులు జక్కని రాజేశం ఉప్పుగండ్ల మనోహర్ రెడ్డి ఉప్పుగండ్ల రాజగోపాల్ రెడ్డి ముకుంద్ లాల్‌బొందుకూరి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శరత్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా నూతన ఇంటర్ విద్యాధికారిగా చెరకు శరత్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిఐఈవో గా పనిచేసిన బి. నారాయణ శుక్రవారం పదవీ విరమణ చేయడంతో ఆయనస్థానంలో శరత్ కుమార్ ను నియమిస్తూ ఇంటర్ బోర్డు కమీషనర్ అభిలాష అభినవ్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శరత్ కుమార్ ను తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 అధ్వర్యంలో స్వాగతించారు. సిరిసిల్ల డిఐఈవో గా 2023 బ్యాచ్ అధ్యాపకులకు మూడవ ఇంక్రిమెంట్ ను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల జిల్లాలోనూ ఈ విధ్నాన అమలయ్యేలా సహకరించాలని కోరారు. ఇంటర్ విద్యాభివృద్ధి లో తమవంతు సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 475 అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తినేని శ్రీనివాస్, రాష్ట్రకౌన్సిలర్లు కంకణాల శ్రీనివాస్, కేశవేణి శ్రీనివాస్, బుదారపు శ్రీహరి, నాయకులు చౌదరపు శ్రీనివాస్, కె. సంతోష్, ఎ.మహేష్, ఎస్.సునిత, ఎం. శ్రీలత, జె.మాధవి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి..

వివో బిల్డింగ్‌నిర్మాణంపై దృష్టి సారించాలి..

ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్ పనులు త్వరగా పూర్తి చేయాలి.

.ఫేజ్2 అమలుపై ప్రత్యేక దృష్టి....

ఎంపీడీవోలు మిషన్ మోడ్‌లో పనిచేయాలి..

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:

జిల్లాలో వివో బిల్డింగ్‌ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఫామ్ పాండ్‌లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో వివో బిల్డింగ్‌ల నిర్మాణానికి సంబంధించి ఉన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే మంజూరైన బిల్డింగ్‌ల నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, ఇంకా మంజూరు కాని చోట్ల వెంటనే ప్రతిపాదనలు పంపించి మంజూరు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వివో బిల్డింగ్‌లకు స్థలాల కేటాయింపులో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంపీడీవోలు, తహసీల్దార్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ఇందుకు పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఫేజ్1 పనులను సత్వరమే పూర్తి చేసి, ఫేజ్2 అమలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకే పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని, అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయవద్దని స్పష్టం చేశారు. పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ఎంపీడీవోలు మిషన్ మోడ్‌లో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వానికి తావివ్వకుండా పారదర్శకంగా, నిజాయితీగా వ్యవహరించాలని తెలిపారు.గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఫామ్ పాండ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ గీత, డీపీఓ జగదీశ్వర్, జెడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు,తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి....

ప్రత్యేక కార్యాచరణ అవసరం..

కలెక్టర్ చిత్రా మిశ్రా..

.కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ఒప్పించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తక్కువ నీటితో అధిక లాభదాయకమైన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి మండలంలో గత ఏడాది సాగైన పంటలు, ఈ ఏడాది సాగు ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణంపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. కందులు, పెసలు, సన్‌ఫ్లవర్, కూరగాయలు, పూల సాగు, పప్పుధాన్యాలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల వారీగా ఆరుతడి, ప్రత్యామ్నాయ, సేంద్రీయ పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి , డీఆర్‌డీఓ, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాణ్యత లోపంపై ట్రైని కలెక్టర్ ఆగ్రహం..

రోడ్డు మరమ్మత్తులపై ఆర్ అండ్ బి, కాంట్రాక్టర్ పని తీరుపై అసహనం.

మానకొండూర్, ప్రభాతవార్త:

రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపంపై ఆర్ అండ్ బి అధికారి, సంబంధిత కాంట్రాక్టర్ పనితీరుపై ట్రైని కలెక్టర్ పి. హరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మానకొండూరు మండలంలోని లింగాపూర్ గ్రామం నుండి వెల్ది, లక్ష్మీ గ్రామపూర్, పచ్చునూర్ గ్రామాల వరకు చేపట్టిన మరమ్మత్తులను, రహదారిపై ఉన్న కాల్వర్టలను ట్రైనీ కలెక్టర్ పీ. హరి ప్రసాద్ పరిశీలించారు. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలుగా మారడం చుసిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రు. 15 లక్షల రూపాయలను రోడ్డు మరమ్మత్తులకు నిధులను మంజూరు చేయడం జరిగింది. రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనులను కాంట్రాక్టర్ శ్రీనివాస్ లింగాపూర్ నుండి, లక్ష్మీ గ్రామపూర్, పచ్చునూర్ వరకు ఇటీవల నాణ్యత లోపంతో నిర్మాణ పనులు చేపట్టారని గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, పలువురు గ్రామస్తులు ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ట్రైన్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారి రాజశేఖర్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారుల నిరక్ష్యం వల్లే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారని సూచించారు. మరో నాలుగు రోజుల్లో రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతో నిర్మాణం చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేయాలని, మరో నాలుగు రోజుల్లో మళ్లీ వచ్చి రోడ్డు ను పరిశీలిస్తానని కాంట్రాక్టర్ కు ట్రైనీ కలెక్టర్ సూచించారు. రోడ్డు మరమ్మత్తుల పనులు నిర్మాణం చేపడుతున్నప్పుడే గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ట్రైన్ కలెక్టర్ వెంట తాహసీల్దార్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, ఆర్ఐ.అశోక్, ఆర్ అండ్ బి ఏ రాజశేఖర్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.



ప్రజలు చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

అడిషనల్ డీసీపీ వెంకటరమణ..

సదాశివపల్లిలో సిపఎస్ఓ కార్యక్రమం..

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రజలు చట్టాలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ వెంకటరమణ సూచించారు. సదాశివ పల్లిలో (కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం, సిఏఎస్ ఓ), కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు మానకొండూరు సిఐ పి. శ్రీలత శనివారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పలు విధుల గుండా పోలీస్ బలగాలతో ఇంటింటా తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి ఆవంచనియ సంఘటనలు చోటు చేసుకున్న తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, మారకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అవగాహన కల్పించారు. మైనర్లు డ్రైవింగ్ ఇస్తే వాహన యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాలు చేసిన, ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రత పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు సిఐ శ్రీలత, కొత్తపెల్లి సిఐ కోటేశ్వర్, రఫిక్, ఎస్సై తిరుపతి, స్పెషల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



అచీవర్స్ లో స్నేహితుల దినోత్సవం...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. అనం తరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో స్నేహితునిది ఒక ఉన్నతమైన స్థానం అని తెలియ జేశారు. స్నేహంతో ఆయుష్షు, జీవితకాలం పెరుగుతుందని ఇది శాస్త్రీ యంగా నిరూపించబడిందని మరొకసారి గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం విశిష్ట తను,ఈ దినోత్సవం ఎలా ఆవిర్భవించిందో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నేను నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

అడిషనల్ డీసీపీ వెంకటరమ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. శనివారం టూ టౌన్ పోలీస్ ల ఆధ్వర్యంలో రాంనగర్ లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.గంజాయి, మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణా వల్ల యువత జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో వివరించారు. కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రామ్‌నగర్ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించి జరిమానాలు విధించారు. ప్రజలు అన్ని వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.నేరాల నివారణలో భాగంగా ఖినేను సైతంఖి ప్రాజెక్ట్ కింద ప్రతి కాలనీ, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను మరింత మెరుగుపరచుకోవచ్చని అధికారులు తెలిపారు.పోలీసులు, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి, కాలనీవాసులలో భద్రతా భావాన్ని పెంపొందించడానికే ఇటువంటి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ వెంట ఏసీబీ వెంకటస్వామి ,ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, తిరుమల్,స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కమలాపూర్ గ్రామం అన్ని ఊర్లకు మార్గదర్శకంగా నిలుస్తోంది

ఊరి కోసం ఒక్క రోజు గ్రామస్తుల సంకల్పం

ఎంపీడీవో గుండె బాబు ప్రశంసలు

కమలాపూర్: ప్రభాత వార్త

ఊరి కోసం ఒక్క రోజు శ్రమదానం" కార్యక్రమంలో భాగంగా పరిసరాల శుభ్రత, మొక్కలు నాటే పనులతో కమలాపూర్ గ్రామం చుట్టుపక్కల అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబు అన్నారు.పరిశుభ్రమైన కమలాపూర్ లక్ష్యంతో గ్రామ పంచాయతీ సభ్యుల ఆధ్వర్యంలో 15వ వారం ఊరి కోసం ఒక్క రోజు శ్రమదానం" కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ సభ్యులు, సిబ్బంది, వైద్యులు, వైద్య విభాగం ఉద్యోగులతో కలిసి ఎంపీడీవో గారు కమలాపూర్





ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో శ్రమదానంలో పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణలో పెరిగిన కలుపు మొక్కలు, గడ్డిని తొలగించి కొత్త మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, కమలాపూర్ గ్రామ పంచాయతీ ప్రతి శనివారం శ్రమదానాన్ని ప్రత్యేకంగా చేపట్టి ఊరిని బాగుచేయడంతో పాటు పచ్చదనం పెంచుతున్న తీరు ప్రశంసనీయం అన్నారు. గ్రామాల్లో జనాభాకు తగ్గట్టు ఉద్యోగులు, నిధులు తక్కువగా ఉండడం వల్ల పరిశుభ్రతకు ఇబ్బంది ఉంది. అలాంటి సమయంలో గ్రామ ప్రజలను కూడా భాగస్వాములుగా చేసి శుభ్రత పనులు చేయించడం మంచి పద్ధతి అన్నారు. కమలాపూర్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడమే కాకుండా, రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో కూడా మంచి గ్రామ పంచాయతీగా పేరు తెచ్చుకోవాలని, అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి చందు నాయక్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సర్పంచ్, సభ్యులు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా కాలంగా పేరుకుపోయిన చెత్త, కలుపు తీసేయడంతో ఆసుపత్రి ఆవరణ ఇప్పుడు చాలా శుభ్రంగా కనిపిస్తోందని చెప్పారు. పంచాయతీ ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు.గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, పంచాయతీ కార్మికుల కష్టాన్ని ప్రజలకు తెలియజేయడమే కాకుండా, ప్రజలను కూడా పరిశుభ్రత, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఊరి కోసం ఒక్క రోజు శ్రమదానం" యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు నాగరాజు, వాటర్ కమిటీ సభ్యులు ఎండబెల్లి మల్లారెడ్డి, ఆవునూరి తిరుపతి, పుల్ల ఐలయ్య, నాయకులు అశోక్, నోటం సంపత్, తుమ్మ రాజేష్, గంధసిరి భిక్షపతి, బైరీ రాజేష్, పచ్చిమట్ల కుమారస్వామి, చేనుమల్ల రంజిత్ తో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక....

.రెండోసారి అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నాయకత్వంపై సభ్యులు మరోసారి పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా బాధ్యతలు అప్పగించారు.నూతన కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా దొడ్డి రాజేందర్ , కోశాధికారిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా నన్నబోయిన రాజును ఎన్నుకున్నారు. అలాగే యూనియన్ బలోపేతం కోసం కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ, అగ్రికల్చర్ ప్రైవేట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ పథకాల అమలు కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.యూనియన్ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు



వృత్తి ధర్మంలో మూర్తి ఇతరులకు ఆదర్శం

-- న్యాయమూర్తి పిబి కిరణ్ కుమార్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

న్యాయశాఖలో 37 ఏళ్లుగా పని చేస్తున్న పందిళ్ళ రాజలింగమూర్తి వృత్తి ధర్మం పాటించడంలో ఆయన ఇతరులకు ఆదర్శమని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. హుజురాబాద్ ఏఎల్ఆర్



ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పందిళ్ళ రాజలింగమూర్తి పదవి విరమణ సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిభ, కృషి, నిజాయితీ, సమయపాలన, క్రమశిక్షణ, వినయం, పారదర్శకతతో ప్రతి పదవికి ఆయన వన్నె తెచ్చారని అన్నారు. ఈ సందర్భంగా మూర్తి దంపతులను సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీణా ప్రణతి లతో పాటు వివిధ కోర్టుల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు కోర్టులలో పనిచేసే ఉద్యోగులు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల అనారోగ్యంతో జర్నలిస్టు కుడికాల సురేష్ బాబు తల్లి లక్ష్మి మృతి చెందడంతో శనివారం రాత్రి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కుడికాల అశోక్ బాబు, రమేష్ బాబు, బిజెపి నాయకులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ సదయ్య(39) అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పల్లకొండ సదయ్య తేదీ 3072026 రోజున అందాజా మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటి నుండి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల తన బంధువుల ఇంటి వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య పల్లకొండ మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

హుజూరాబాద్ వార్త

పట్టు పరిశ్రమ రైతులకు లాభదాయకమైన, స్థిరమైన జీవనోపాధి

-- అదనపు కలెక్టర్ డా. అశ్విని తనాజీ వాకడే

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పట్టు పరిశ్రమ రైతులకు లాభదాయకమైన, స్థిరమైన జీవనోపాధిని అందిస్తుందని అదనపు కలెక్టర్ డా. అశ్విని తనాజీ వాకడే పేర్కొన్నారు. హుజూరాబాద్ రైతు వేదికలో శనివారం భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ సిల్క్ బోర్డు చేపట్టిన "మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0" 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి వాటాదారుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కరీంనగర్ అదనపు కలెక్టర్ డా. అశ్విని తనాజీ వాకడే, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ.... పట్టు పరిశ్రమ రైతులకు లాభదాయకమైన స్థిరమైన జీవనోపాధిని అందించే అత్యంత అనుకూలమైన రంగమని పేర్కొన్నారు. శాస్త్రీయ సాంకేతికతలను గ్రామీణ స్థాయికి చేర్చడంలో జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర పట్టు శాఖలు రైతులకు అవసరమైన సాంకేతిక



మార్గదర్శకత్వం, నాణ్యమైన వనరులు, మౌళిక సదుపాయాలను సకాలంలో అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సిల్క్ బోర్డు జిల్లా నోడల్ అధికారి డా. గులాబ్ ఖాన్ రోహెలా, సాంకేతిక అధికారి డా. రాఘవేంద్రలు మాట్లాడుతూ.. ఎంఆర్ఎంఏ 2.0 ద్వారా రైతులతో ప్రత్యక్షంగా మమేకమై శాస్త్రీయ సాంకేతికతను క్షేత్రస్థాయికి తీసుకెళ్తామన్నారు. బేస్‌లైన్ సర్వే నిర్వహించి జిల్లా పట్టు పరిశ్రమ పరిస్థితులను విశ్లేషించడం ద్వారా రాబోయే ఐదేళ్లకు సమగ్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. రైతులు ఆధునిక సాంకేతికతలను సద్వినియోగం చేసుకొని దిగుబడి, నాణ్యతతో పాటు ఆదాయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు జి. సునీత మాట్లాడుతూ.... పంటల వైవిధ్యీకరణ కార్యక్రమంలో భాగంగా చిన్న, సన్నకారు రైతులు సంవత్సరమంతా స్థిరమైన ఆదాయం పొందేందుకు పట్టు సాగును స్వీకరించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల పట్టు రైతులు, చౌకీపురుగుల పెంపకందారులు తమ అనుభవాలను పంచుకుంటూ, అందుబాటు ప్రాంతాల్లో పట్టు గూళ్ల మార్కెట్లు ఏర్పాటు చేయాలని, గూళ్లకు శాస్త్రీయ గ్రేడింగ్ వ్యవస్థతో పాటు కనీస మద్దతు ధర కల్పించాలని అధికారులను కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలు, అధికారులు, రైతులు సమిష్టిగా పనిచేసి కరీంనగర్ జిల్లాలో " మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0" లక్ష్యాలను విజయవంతం చేయాలని ముగింపులో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు శాఖ సహాయ సంచాలకులు బానోత్ వెంకన్న, హుజూరాబాద్ వ్యవసాయ అధికారి భూమిరెడ్డితో పాటు 53 మంది జిల్లా పట్టు పరిశ్రమ వాటాదారులు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

రెండో విడత సంబంధించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ శిక్షణ తరగతులు ముగిసినట్లుగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ స్పెల్ కు సంబంధించి 39 మంది ఉపాధ్యాయులకు తేది. 30.7.2026న ప్రారంభమై శనివారంతో మొత్తం మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుపుతూ ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి తెలుగు, ఆంగ్లము, గణితంలో రెమిడీయల్ బోధన విధానాన్ని అనుసరించి విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందుకు తీసుకురావాలని ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులకు వివరంగా శిక్షణ అంశాలను ఇచ్చిన రిసోర్స్ పర్సన్ ను, పాల్గొన్న ఉపాధ్యాయులు అందరూ కూడా ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అభినందిస్తూ తదనుగుణంగా ఈ విద్యా సంవత్సరంలో శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను కూడా పాఠశాలలో అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయులు ఊరుగొండ సత్యప్రసాద్, రిసోర్స్ పర్సన్స్ అల్లి శ్రీనివాస్, పట్టేం శ్రీనివాస్, తంగళ్ళపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిఆర్పి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆగస్టు 15 నాటికి విద్యార్థులందరికీ యూనిఫాంలు అందించాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పాఠశాల యూనిఫాంలు స్వయం సహాయక సంఘాల పనితీరుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆగస్టు 15 నాటికి విద్యార్థులందరికీ తొలి జత యూనిఫాంలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల యూనిఫాంల కుట్టింపు, పంపిణీ, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై సెర్ప్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తొలి జత యూనిఫాంలను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా అందించేలా అన్ని చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు ఇప్పటికే యూనిఫాంల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘానికి 15 లక్షల రూపాయలకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణం అందేలా ప్రణాళిక రూపొందించాలని, ఏ సంఘం కూడా నిరర్థక ఆస్తి (ఎన్‌పిఏ)గా



మారకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ సంఘం (విఓ) పరిధిలో రెండు ఫామ్‌పాండ్లు నిర్మించాలని, ప్రతి స్వయం సహాయక సంఘం మహిళ ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ప్రతి 10 వేల గ్రూపుల క్లస్టర్‌కు ఒక బుక్‌కీపర్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్‌డీఏ రవీందర్, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీఎంలు, సెర్ప్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మున్సిపల్ కమిషనర్ రమేష్

13వ వార్డులో క్షేత్రస్థాయి తనిఖీ

అధికారులకు పలు ఆదేశాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. శనివారం పూసాల 13వ వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు కాలువలు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, చెత్త సేకరణ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం అరెపల్లిలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యా వాతావరణం, మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ కాలువలను వెంటనే శుభ్రపరచాలని, మురుగునీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేయడం, రోడ్లపై గుంతలను పూడ్చడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టడం, దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ పర్యటనలో వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దసరా కల్లా పెద్దపల్లి బస్ డిపో ప్రారంభం

గ్రామ గ్రామాన అందనున్న ఆర్టీసీ సేవలు

కాంగ్రెస్ సర్కారుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

జూలపల్లి, ప్రభాత వార్త:

పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో పెద్దపల్లి నుండి చొప్పదండి వరకు వెళ్ళే నూతన బస్సును స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి తుర్కలమద్దికుంట నుండి జూలపల్లి వరకు మహిళా సోదరిమణులతో, నాయకులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణా రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. వచ్చే దసరా వరకు పెద్దపల్లి ఆర్టీసీ డిపో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే పెద్దపల్లి నుండి చొప్పదండి వరకు కొత్తగా నడిచే నూతన ఆర్టీసీ బస్సును శనివారం రోజున ప్రారంభించుకోవడంతో పాటు అదే బస్సులో జూలపల్లిలో కొరకు ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడటం జరిగిందని ఆర్టీసీ



చిత్రపటంలో పెద్దపల్లి బస్ డిపో పేరును లిఖింపజేసిన అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏనాడు ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ సేవలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేయనున్నట్లు చెప్పారు.కొత్త బస్ డిపో వల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, రాజధాని హైదరాబాద్ కు, పెద్దపల్లి లోని గ్రామీణ ప్రాంతాలతో అనుసంధానం చేయిస్తానని చెప్పారు.వర్షాలు కురవడం వల్ల రైతులకు సమృద్ధిగా పంటలు పండుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, పలు గ్రామాల సర్పంచ్లు, సింగిల్ విండో చైర్మన్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

విబిజి రామ్‌జి పథకం తాగునీటి భద్రతపై అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిజి రామ్‌జి పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. జిల్లాలో ప్రతి ఇంటికి, చేతి పంపులు, బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే లక్ష్యంతో వివిజి రామ్‌జి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, వర్షాల నేపథ్యంలో ప్రజలకు కలుషిత రహిత తాగునీరు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని



సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



ఆషాఢ సంబరాల్లో కళకళలాడిన కృష్ణవేణి

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి

గోరింటాకుతో సంస్కృతికి ప్రాధాన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శనివారం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నిర్వ హించిన ఈ కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గోరింటాకుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పండుగలు, ఆచార సంప్రదా యాలను భావితరాలకు చేరవేసి, వాటిని ఆచరించడం ద్వారా మన సంస్కృతిని పరిరక్షించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆషాఢ మాస వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి సందడి, సాంస్కృతిక ఉత్సా హం కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భారతీయ సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జల్ద అరుణశ్రీ సూచించారు. శనివారం పెద్దపల్లి ఐడిఓసి మీటింగ్ హాల్లో జాతీయ వాహక జనిత వ్యాధుల నియంత్రణ, జాతీయ వైరల్ హెపటైటిస్ నియంత్రణ, జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ జల్ద అరుణశ్రీ అధ్యక్షత వహించి మాట్లాడారు. వ్యాధులు సోకక ముందే తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తే ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం కేవలం వైద్య ఆరోగ్య శాఖ మాత్రమే కాకుండా పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలు, విద్యా శాఖ, డిఆర్డిఏ, ఐకేపీ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, సామాజిక సంక్షేమ శాఖలు, ఐసిడిఎస్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, జిల్లా ప్రజా సంబంధాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై పవిత్ర మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమ నిత్య విధులు నిర్వహిస్తూనే వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. త్వరలోనే జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ డిఎంహెచఓ డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, హెపటైటిస్ బి వంటి అంటువ్యాధుల నివారణకు వైద్య శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్షయ, ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్షయ, ఎయిడ్స్ లక్షణాలు ఉన్నవారికి తక్షణమే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే మెరుగైన ఉచిత చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామాన్ని క్షయ, ఎయిడ్స్ రహిత గ్రామంగా మార్చడానికి అన్ని శాఖల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వరుణుడి దెబ్బకు చిత్తయిన బీఆర్ఎస్ ఎత్తుగడలు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

మల్యాల/ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ ఎల్నినో ప్రభావాన్ని కూడా రాజకీయ లబ్ధికోసం వాడుకునే ప్రయత్నం చేసిందని,వర్షాలు పడొద్దని, ప్రజలను, రైతంగాన్ని రెచ్చగొట్టే కుట్ర పన్నిందని ఇందుకు వరుణ దేవుడే తగు గుణపాఠం చెప్పాడని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యే లు చేపట్టిన కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షిణ చేశారని, కరుణించిన అంజన్న స్వామి వరుణుడి రూపం లో వర్షాలు కురిపించాడని, దీంతో బిఆర్ఎస్



ఎత్తుగడలన్నీ చిత్తయ్యాయని శ్రీనివాస్ అన్నారు, శనివారం మల్యాల మండలంలోని రాంపూర్ రివర్స్ పంప్ హౌస్ వద్ద నాలుగు మోటార్లను ప్రారంభించి నీటిని విడుదల చేయడంతో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పంపు హౌస్ వద్దకు చేరుకొని కాలువలో పట్టు చీరలు, పూలను వదిలి స్వాగతం పలికారు, మోటార్ల ద్వారా నీటిని వదలడంతో వరద కాలువ ద్వారా సాగునీరు చేరడంతో ఈ సందర్భంగా నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం సంధ్య తిరుపతిరెడ్డి తోపాటు మండలంలోని పలువురు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

అందుబాటులో ఉండి కాపాడుకుంటా

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో కార్యకర్తల, నాయకుల అభిమానం మరువలేనిదని, అలాంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారికి అండగా ఉంటాను అని చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి సహకార సంఘం చైర్మన్ గా నియామకం అయినందున శనివారం ఆర్నకొండ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ శాఖ, నాయకుల ఆధ్వర్యంలో విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టపరిచే కృషిలో భాగంగా పార్టీ అధికారంలోకి రావడానికి, పార్టీ అభ్యర్థుల గెలుపులో మండలంలోని



ప్రతి కార్యకర్త విశేషంగా కృషి చేయటం వల్లనే చొప్పదండి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడమల్ల గంగారం, జిల్లా కార్యదర్శి గడ్డం తిరుపతిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న, నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, ఎల్లాల సంతోష్ రెడ్డి, పిట్ట కనుకయ్య, తమ్మడి శ్రీనివాస్, పిట్ట మనోహర్, బొమ్మిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం... పోరాట యోధున్ని కోల్పోయాం

వారే మాకు స్ఫూర్తి.. వారి అడుగుజాడల్లోనే ముందుకు సాగుతాం

జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

సామాన్య రైతు కుటుంబం నుంచి ప్రజానాయకుడిగా కెసిఆర్ నాయకత్వంలో అత్యుత్తమ సైనికుడిగా ఎదిగి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఉద్యమ కెరటం, పోరాటయోధుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ క్రింది స్థాయి కార్యకర్తగా, ఉద్యమమే ఊపిరిగా, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఉద్యమ కెరటం అకాల మరణం యావత్ తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా బి ఆర్ ఎస్ పార్టీకి



తీరని లోటు అని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. చివరి వరకు ప్రజలే ప్రాణంగా, ప్రజా సమస్యలే తన సమస్యలుగా తీసుకొని, సామాన్య ప్రజలకు ఏ అవసరం వడిన, ఎంతటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి వారి వెంట నడిచిన ఉద్యమ పెద్దన్న ఇక లేరు అనే మాట ఉద్యమ కారులం జీర్ణించుకోలేకపోతున్నామని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పెద్దన్న సుదర్శన్ రెడ్డి మాకు స్ఫూర్తి, ఆయన అడుగుజాడల్లోనే మా యువత ముందుకు సాగుతుందని, వారి ఆశయాలను కొనసాగిస్తామని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులైన 10 మందికి రూ.10 లక్షల విలువగల చెక్కులను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ



పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం భారీ వర్షాల కారణంతో మండలంలోని తుమ్మనాల నరసయ్య పల్లె గ్రామాల మధ్య రహదారి కొట్టుకుపోవడంతో అధికారులతో కలిసి పాడైపోయిన రహదారిని పరిశీలించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలకు మరమ్మతులు నిర్వహించి, రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్,తహశీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్,వేముల రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



ఎల్ నినో తీవ్రతను తగ్గించేందుకు ప్రత్యామ్నాయలు ఎంచుకోవాలి

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎల్ నినో ప్రభావ తీవ్రత తగ్గించేందుకు తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ మార్గాల గురించి మండల రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, అత్మ చైర్మన్ కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గుర్రం సుజీత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మారు తిరుపతి రెడ్డి, కుర్ర రాజయ్య వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం.. పచ్చని చెట్లను పెంచుదాం

-గుమ్లాపూర్ సర్పంచ్ ఆనంద్

చొప్పదండి,ప్రభాతవార్త:



వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కాలుష్యాన్ని నివారించడంతోపాటు వాతావరణాన్ని పరిరక్షించేందుకై తప్పనిసరిగా ప్రతి ఇంటికి ఒక చెట్టును నాటాల్సిందిగా గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్ కోరారు. ఈ మేరకు శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రోడ్ల వెంబడి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ మేరకు గ్రామంలో ఇంటింటా ఒక చెట్టును తప్పనిసరి నాటి వాతావరణం కాపాడడంలో భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వర్షానికి కుప్పకూలిన ఇల్లు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం మొర్రాయి గ్రామములో మహమ్మద్ లాల్ బి ఇల్లు అకాల వర్షానికి శుక్రవారం కుప్పకూలిపోయింది.బాధిత కుటుంబాన్ని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు శనివారం సందర్శించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని గజ్జెల రాజు అన్నారు.బాధితుల పరిస్థితిని కేకే మహేందర్ రెడ్డికి తెలియజేయగా వారికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమములో ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండేళ్లి శ్రీనివాస్,మిరిదొడ్డి భాను,బద్ది పడిగే మహేష్,శంకర్,రజానర్సు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై ఎస్పీ ఫోకస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ విధానం, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘా వంటి అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరును అభినందించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విపివోలు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామీణ యువతలో మత్తు పదార్థాల



దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.అలాగే బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించి, నేరాల నియంత్రణలో వాటి ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడలో ఘనంగా ఆటో కార్మిక దినోత్సవ వేడుకలు

తిప్పాపూర్ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు

నిర్వహించిన కార్మికులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడలో ఆటో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ బస్టాండ్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీటీఓ శ్రీనివాస్, ఎంబీఐ వంశీధర్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, టౌన్ సీఐ వీరప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లు, ఓనర్లకు స్వీట్లు పంపిణీ చేస్తూ ఆటో కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఓనర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ఆర్టీవో మరియు పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. అలాగే ప్రయాణికులు, ముఖ్యంగా భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సురక్షితమైన ప్రయాణ సేవలు అందించాలని కోరారు.ఆటో యూనియన్ అధ్యక్షులు



చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి రావడంతో ఆటో కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఆటో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, కౌన్సిలర్లు టైలర్ శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్‌తో పాటు ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం తొలగింపు

ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంట్రాక్టర్ తొలగించారు. ఇందులో ఉన్న చెట్లను నరికివేసి ప్రభుత్వ స్థలాన్ని చదును చేశారు. పల్లె ప్రకృతి వనం తొలగింపు పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మూడపెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో దాదాపు ఎకరం భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. అందులో 4000 నాటిన మొక్కలు నాటారు. కొన్ని చెట్లుగా పెరిగాయి. గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం దాదాపు 17 ఎకరాల వరకు కేటాయించారు. దీంతో అక్కడ స్కూల్ నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న ఎకరాన్ని గ్రామ పల్లె ప్రకృతి వనంగా కొనసాగిస్తున్నారు. ఏపుగా పెరిగిన చెట్లను వది రోజుల క్రితం పూర్తిగా తొలగించి స్థలాన్ని చదును చేశారు. శనివారం మూడపల్లి గ్రామస్థులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాన్ని ధ్వంసం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

ద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ఎంపీడీవో స్నిగ్ధ

వార్త కథనానికి స్పందన

రామన్నపేట, రాజన్నగొల్లపల్లి పాఠశాలల సందర్శన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని నిరంతరం అందించాలని ఎంపీడీవో స్నిగ్ధ ఆదేశించారు. శనివారం మండలంలోని రామన్నపేట, రాజన్నగొల్లపల్లి గ్రామాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకంను తనిఖీ చేశారు. వార్త దినపత్రికలో ఆకలితో అక్షరాభ్యాసం' అనే శీర్షిక ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా మధ్యాహ్న భోజనం పథకం పక్కగా అమలు చేయలన్నారు. లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడ ఎంఈవో మురళినాయక్, సర్పంచ్‌లు బొజ్జ మల్లేశంయాదవ్, కంది లక్ష్మి, హెచ్ఎం శ్రీనివాస్, తదితరులు



రైతు కష్టానికి బాధ్యత ఎవరిది..?

రైతుల పక్షాన బీజేపీ నిరసన కార్యక్రమం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి, మల్లారం, నూకలమర్రి గ్రామాలకు చెందిన రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఇప్పటికీ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యం అమ్ముడై నెలలు గడుస్తున్నా చెల్లింపులు జరగకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ సందర్భంగా "రైతులకు రావాల్సిన ధాన్యం డబ్బులకు బాధ్యత ఎవరిది..? ప్రభుత్వం దా.. లేక దళారులదా..?" అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. రైతుల కష్టాన్ని వృథా చేయకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు రావాల్సిన ప్రతి రూపాయిని చెల్లించాలని డిమాండ్ చేశారు.ధాన్యం బకాయిల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి, తదుపరి సాగుకు కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డవేణి గోపి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బురుగుపల్లి పరమేష్, పల్లం అన్నపూర్ణ, రేవుల సంతోష్ బాబు, దుమాల శ్రీకాంత్, సిరికొండ శ్రీనివాస్, బాలాజీతో పాటు వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



వేములవాడ వార్త



ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన ఆటో యూనియన్ సంఘ సభ్యులు



బోయిన్‌పల్లి,ప్రభాతవార్త: బోయినిపల్లి మండల కేంద్రంలో కేంద్రంలో శనివారం రోజున ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎడపల్లి అంజయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.అనంతరం ప్రయాణికులకు అరటి పనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతిరోజు రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రయాణికులను తమ గమ్యాలకు చేరవేయడంలో ఆటో డ్రైవర్ల ప్రాధాన్యత ఎంత ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కన్నం సురేష్ నాయకులు ఎడపల్లి శ్రీరాములు ,మనోహర్ శ్రీనివాస్, సుమన్ పులి, చంద్రయ్య ,సురేష్ ,శేఖర్ ,తాజ్ ,ఎర్ర రవి ,పంగ రవి ,భాస్కర్ తదితరులు ఉన్నారు.

విలాసాగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ఇంకుడుగుంతలు,ఐమాస్ లైట్లు, పశువుల పాక చెక్కుల పంపిణీ

బోయిన్ పల్లి, ప్రభాతవార్త



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు,గ్రామంలో భూగర్భ జలాల పరిరక్షణ,వర్షపు నీటి సంరక్షణ లక్ష్యంగా ఇంకుడుగుంతల కార్యక్రమాన్ని చేపట్టారు,ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు,అనంతరం గ్రామంలోని మూడో వార్డులో అర్హులైన లబ్ధిదారులకు ఐమాస్ లైట్లను పంపిణీ చేశారు,ఈ లైట్ల ద్వారా ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం అందుతుందని సర్పంచ్ తెలిపారు,అదేవిధంగా, పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించేందుకు అర్హులైన లబ్ధిదారులకు పశువుల పాకల నిర్మాణం కోసం చెక్కులను పంపిణీ చేశారు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని సర్పంచ్ ఏనుగుల కనకయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ,వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ,జోగు శంకర్,గంగాదర శ్రీకాంత్,దయ్యాల రేణుక మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,కల్లెపెల్లి సతీష్,సాగరం కనకయ్య,మండల అధికారులు,లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనరావుపేటలో పారిశుద్ధ్య లోపం

ప్రభాత వార్త కోనరావుపేట:



మండల కేంద్రంలో పారిశుద్ధం అస్తవ్యస్తంగా ఉంది. రోడ్లపై చెత్త కుప్పలు పెరిగిపోతున్నా రోడ్ల పైన చెత్త మురికి నీరు కనబడుతుంది గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. డ్రై డే కార్యక్రమం నామమాత్రంగా నిర్వహిస్తున్నారు ఇటీవల ఒకరికి డెంగ్యూ సోకడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధంపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భారీ వర్షాలతో రైతులకు కలిసొచ్చిన కాలం

నిండిన చెరువులు ..జోరు అందుకున్న వ్యవసాయ పనులు

మంథని ప్రభాతవార్త:



గతవారం నుండి కురుస్తున్న భారీ వర్షాలతో మంథని డివిజన్ రైతుల ముఖాలలో ఆనందం కనిపిస్తోంది. వర్షాకాలం ప్రారంభం నుండి వర్షాలు సక్రమంగా కురుయకపోవడంతో రైతులు ఆందోళనలో పడ్డారు వరి నారు వేసే సమయం దాటిపోయినను వర్షాలు కురియకపోవడంతో రైతులు వారి పరిస్థితి ఏర్పడింది. తీవ్ర వర్షాభావంతో అల్లాడిన రైతులకు ప్రకృతి కరుణించింది. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో మంథని మండలంలోని గ్రామాల్లో ఉన్న చెరువులు జలకలతో ఉట్టిపడుతున్నాయి.గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు మంథని మండలంలోని అన్ని ప్రధాన చెరువులు, కుంటలు నిండాయి.మండలంలోని ప్రధాన చెరువుల్లో నీరు నిండుగా చేరింది.ఉప్పట్ల చెరువు పూర్తిగా నిండి మత్తడి పారింది అదే విధంగా పుట్టపాక, నాగారం చెరువులు నిండాయి గ్రామాల్లోని కుంటలు దాదాపుగా నిండిపోయాయి.భూగర్భ జలాలు కూడా 810 అడుగుల మేర పెరిగాయి. బోర్లు పడిపోతున్నాయన్న రైతుల ఆందోళన తగ్గింది.మొదలైన వ్యవసాయ పనులు..చెరువులు నిండడంతో పాటు వర్షాలు పుష్కలంగా కురియటంతో రైతులు సాగు పనుల్లో బిజీ అయ్యారు.దుక్కులు దున్నడం ట్రాక్టర్లు, ఎడ్లతో పొలాలు దున్నుడు పూర్తచేసి వరి నాట్లకు సిద్ధమయ్యారు. వరి నారుమళ్లు పోసే పని ఊపందుకుంది. మంథని చుట్టుపక్కల నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు.రైతులు ఎరువుల కొనుగోలు రైతు భరోసా నిధులు రావడంతో యూరియా, డీఏపీ కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.

భారీ వర్షాలతో రైతుల్లో ఆనందం

కిసాన్ సెల్ చైర్మన్ ముస్కులసురేందర్ రెడ్డి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెద్దపెల్లి జిల్లా రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. జిల్లాలోని ప్రధాన జలాశయాలు ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టు కు జల కల ఉట్టిపడుతుంది. అదే విధంగా జిల్లాలోని ప్రధాన చెరువులన్నీ నిండి పోయాయని గ్రామాల్లో వ్యవసాయ పనులు ప్రారంభించారు. జిల్లాలను రైతులు ఆయా మండలాల వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎరువుల మందులను వాడాలని రైతులకు ప్రభుత్వం కల్పించే బోనస్ తీసుకునే విధంగా రైతులు విత్తనాలు వేసుకోవాలని సూచించారు.

మంథని వార్త



కాకతీయ హై స్కూల్‌లో మాక్ ఎలక్షన్

మంథని రూరల్ ప్రభాతవార్త:



విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కాకతీయ హై స్కూల్ లో శనివారం మాక్ ఎలక్షన్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల మాదిరిగానే నామినేషన్ల దాఖలు, ప్రచారం, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి అన్ని దశలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును వినియోగిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఎలక్షన్ లలో హెడ్ బాయ్ గా బి.కౌశిక్,హెడ్ గర్ల్ విశ్వశ్రీ ,స్పోర్ట్ సెక్రటరీ ఓంకార్,డిప్యూటీ హెడ్ బాయ్ శ్రీ నాగచైతన్య,డిప్యూటీ హెడ్ గర్ల్ అంజలి ప్రియ, గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,సామాజిక కార్యకర్త,కనుకుంట్ల స్వామి వచ్చేసి విద్యార్థులకు భారత ప్రభుత్వం నిర్వహించే ఎలక్షన్ ల గురించి వివరించి,ఓటు హక్కు ఉపయోగం తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకు ఈ మాక్ ఎలక్షన్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఓటు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చైతన్యవంతమైన పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎలక్షన్‌ను విజయవంతం చేశారు.

మంత్రిని సన్మానించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

రామగిరి ప్రభాతవార్త



శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సందర్శన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శనివారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డ్ నరసింహులుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీస్ శాఖలో హోం గార్డ్‌గా గత 35 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన నరసింహులు కు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో నిబద్ధతతో సేవలందించి అందరి మన్ననలు పొందిన నరసింహులు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పదవీవిరమణ అనంతరం ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని సూచించారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

రామగిరి ప్రభాత వార్త



ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై చట్టప్రకారం శిక్షలు అమలులో ఉన్నాయని వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది అన్నారు. మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మంథని జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల లో ర్యాగింగ్ పై శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది హాజరై మాట్లాడారు .యుజిసి మార్గదర్శక ప్రకారం విద్య సంస్థలలో ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలతో పాటు,అనేక మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని, ఎవరైనా వ్యక్తులు తోటి విద్యార్థుల పై కళాశాల ప్రాంగణంలో,బయట ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష లు పడతాయని,ర్యాగింగ్ అనైతిక,చర్య,అమానవీయం అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి లో ఇలాంటి చర్య లకు అవకాశం లేదని సత్ప్రవర్తన తో చట్ట బద్ధంగా మేలగాలని కోరారు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోతం రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ పాశ్చాత్య సంస్కృతని,మనం చట్ట బద్ధమైన పౌరులుగా ఇతరుల హక్కులకు బంగం వాటిల్ల కుండా జాగ్రత్త గా ఉండాలని,మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్ర మంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఆర సుదా రాణి,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,నూనేటి ఆంజనేయులు, మంథని సి.ఐ.బుద్దే స్వామి, ఏస్.ఐ. తాడవేణి శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రనీత్,జె.ఎన్టీ ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

ఆర్ జి త్రీ జిఎం కార్యాలయం ఎదుట ధర్నా జిఎంలకు వినతి పత్రాలు అందజేత



రామగిరి ప్రభాతవార్త ఈనెల 4, 11 తేదీల్లో జరగనున్న బొగ్గు బ్లాక్ వేలంలో మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్ జి త్రీ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శనివారం భారీ ధర్నా నిర్వహించారు. ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఐఎన్టియూసి ఆర్ జి త్రీ ఇంచార్జ్ అక్రమ్, కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ లతోపాటు పాల్గొని మాట్లాడారు. 130 పైగా సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణికి బొగ్గు అన్వేషణ, ఉత్పత్తి, నిర్వహణలో అపార నైపుణ్యం ఉంది కాబట్టి మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కు మాత్రమే కేటాయించాలని అనుభవంలేని జెన్కో లేదా ఇతర సంస్థలకు కేటాయిస్తే సింగరేణి సంస్థ ఆర్థికంగా బలహీనపడుతుందని ఈ బ్లాక్ ను సింగరేణికి ఇవ్వడం ద్వారా సంస్థ మరింత బలోపేతమై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆర్ జి త్రీ మరియు అడ్రియాలా ప్రాజెక్టు ఏరియాల జనరల్ మేనేజర్లు మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించగా డిమాండ్ పత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "సింగరేణి కార్మికుల జీవనోపాధి, సంస్థ భవిష్యత్తు ఈ బ్లాక్ కేటాయింపుపై ఆధారపడి ఉంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు భారత ప్రభుత్వం వెంటనే స్పందించి మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ ను సింగరేణికు కేటాయించాలని డిమాండ్ నెరవేరే వరకు ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు అన్ని గనుల నుండి వచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల డిమాండ్ ను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి రామారావు, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాసరావు, సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, జక్కుల దామోదర్ రావు, ఫిట్స్ సెక్రటరీలు, ప్రవీణ్ రెడ్డి కొమురయ్య, కిషన్ నాయక్, సదానందం, రమేష్ రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు, బత్తుల రమేష్, బుద్దే సదానందం, నాయకులు గిరవేణి కొమురయ్య, కండె రవి, కొలిపాక సారయ్య, సండెల కుమార్, సర్వన్, ఓడేటి చంద్రశేఖర్ ,వెంకటరాజం, రామ్ రెడ్డి, రాజన్న, శ్రీనివాస్, సురేష్ ,హరికృష్ణ, నరేందర్, దేవేందర్, కృష్ణ, గుగులోత్ శీను, పేరవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ సదయ్య(39) అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పల్లకొండ సదయ్య తేదీ 3072026 రోజున అందాజా మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటి నుండి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల తన బంధువుల ఇంటి వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య పల్లకొండ మోనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

విద్యుత్ తీగల షిఫ్టింగ్‌కు రూ. 2.3 కోట్ల నిధులు
– మంత్రి అడ్లూరిదీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

గొల్లపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త):





ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో రూ. 74 లక్షల వ్యయంతో చేపట్టనున్న 33/11 కేవీ విద్యుత్ తీగల షిఫ్టింగ్ పనులకు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సుమారు రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అందులో గొల్లపల్లి మండలానికే రూ. 2.3 కోట్ల మేర కేటాయించినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఇళ్లపై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ తీగల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సమస్యను గత పాలకులు నిరక్ష్యం చేశారని విమర్శించారు. ప్రజల సమస్య తన దృష్టికి రాగానే ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులు చేపట్టి, ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నామని చెప్పారు. గొల్లపల్లి గ్రామంలోనే సుమారు 150 కుటుంబాలకు ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ల ప్రమాదం తొలగి భద్రత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఆధారిత స్వయం ఉపాధి పథకాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. యువత ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండలానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 25,63,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమం, అభివృద్ధిని సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ బి. సుదర్శనం, డీఈ కె. గంగారాం, ఏడీఈ పి. వరుణ్ కుమార్, ఏఈ కె. రాకేష్ కుమార్, తహసీల్దార్ ఎం.డి. మజీద్, ఎంపీడీవో రవీందర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు చిర్ర దిలీప్, తడగొండ విజయ్, సర్పంచులు కాసారపు భవాని అరవింద్, మేడిపల్లి రాంరెడ్డి, మ్యాక స్వామి, ముల్కల శిరీష శ్రీనివాస్, కాశ అంజలిగంగాధర్, నక్క స్రవంతి జములాకర్, బుర్ర సంధ్యారాణి భూమయ్య, ఆకుల సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ పథకాలతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

మంత్రి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త: సబ్సిడీ పథకాలతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ ఒంటరి మహిళ ఎండీ మున్నాకు 100 శాతం సబ్సిడీతో మంజూరైన రూ. 50 వేల చెక్కును మంత్రి అందజేశారు. చెక్కు అందుకున్న లబ్ధిదారు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, పూసాల తిరుపతి, కుంచె రాజేందర్, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, అడప నారాయణ, అడప తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



గత ప్రభుత్వ కాలంలో సాగునీటి అవసరాలు పట్టించుకోని నాయకులు

స్తంభంపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గంలో గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో రైతులకు అవసరమైన సాగునీటి పనులను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని చెరువును మంత్రి పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధర్మపురి నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను నిరక్ష్యం చేశారని అన్నారు..నియోజకవర్గంలో కీలకమైన రోళ్ళ వాగు ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రాజెక్టు పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. కాగితాలకే పరిమితమైందని మంత్రి ఆరోపించారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి 2027 జనవరి 27 వరకు నీటిని ఎత్తిపోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్తంభంపెల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు స్తంభంపల్లి చెరువు మత్తడి మరమ్మత్తులు తూములు వెడల్పు మరమ్మత్తులు అయిదు లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. యశ్వంతరావుపేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం రిజర్వాయర్ నుండి ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అన్నారు. బొమ్మ రెడ్డి కొత్తపల్లి వరకు కాల్వ పనులు పూర్తి చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యం

సర్పంచ్ మహేశ్వరి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరిమధుకర్ గౌడ్ అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి మాట్లాడుతూ బాలల హక్కులు, సమస్యలు, అభిప్రాయాలను చర్చించేందుకు బాలల గ్రామసభ ప్రత్యేక వేదికగా నిలుస్తుందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, రక్షణతో పాటు బాలల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, ఆటస్థలాలు, తాగునీటి సౌకర్యాలపై చర్చించారు. అలాగే పిల్లల భద్రత కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, వార్డు సభ్యుడు ఏలగొండ వెంకటరమణ , ఏఎన్ఎం సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మణెమ్మ, గౌతమి, ఆశా కార్యకర్తలు లత, మల్లేశ్వరి, అనూష, సంతోష, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం గ్రామ సర్పంచ్ ఉప్పులంచ భవాణి లక్ష్మణ్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, మెనూ అమలును పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. ప్రవీణ్, వార్డు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

పెగడపల్లి , ప్రభాతవార్త:

మండలంలోని లింగాపూర్ గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో అవసరమని, పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించి తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, సీడీపీఓ వీరలక్ష్మి, సూపర్వైజర్ మహేశ్వరి, అంగన్వాడీ టీచర్లు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల పోషకాహారం, తల్లిబిడ్డ ఆరోగ్య సంరక్షణపై వివరించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



ప్రైవేటుకు పోటీగా ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి

విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

బాలుర పాఠశాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బస్సు సర్వీస్ ప్రారంభం, జిల్లా ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష



పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాధికారులు, స్థానిక నాయకులతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. రూ. 12 కోట్లతో పెద్దపల్లి పట్టణం, మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ. 26 లక్షలతో, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 20 లక్షల నిధులతో విద్యార్థులకు అవసరమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. అంతకుముందు పెద్దపల్లి మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలో పెద్దపల్లి నుండి చొప్పదండి వరకు రాకపోకలు సాగించే అదనపు నూతన బస్సును స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హాస్పిటల్ సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు గొప్ప చదువులు చదివి, అధిక నైపుణ్యం కలిగిన వారని కొనియాడారు. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడమే దానికి నిదర్శనమని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడుతూ ప్రభుత్వ బడులు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్టీసీ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టన్నాల్‌కు కన్నాలు

కాలేశ్వరం 9 ప్యాకేజ్ టనల్‌కు పొంచి ఉన్న ప్రమాదం?

రూ.300 కోట్ల భూగర్భ నిర్మాణం భద్రత ఎక్కడ!

మిడ్ మానేరు-మలకపేట మధ్య సొరంగంలో నేరుగా తవ్వకాలు

ప్రభాతవార్త కోనరావుపేట



కాలేశ్వరం 9 ప్యాకేజ్ టన్నుల్ లోపొంచి ఉన్న ప్రమాదం 300 కోట్ల ప్రాజెక్టు కు భద్రత కరువైంది భూమిపై కనిపించని ప్రమాదాలు. భూగర్భంలో దాగి ఉంటాయి. అలాంటి కీలక నిర్మాణాల్లో సాగునీటి టన్నెల్ (సొరంగం) ఒకటి. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భూగర్భ సొరంగంపైనే ఇప్పుడు విచ్చలవిడిగా బోరు బావులు తవ్వుతుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. సొరంగం ఎక్కడి నుంచి వెళ్తుందో తెలియక కొందరు రైతులు బోర్లు వేస్తుండగా, మరికొందరు తెలిసే టన్నెల్ మార్గంలో బోరు బావి తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లినా సమర్థవంతమైన చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సొరంగంపైనే అనేక బోరు బావి తవ్వకాలు

జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన తొమ్మిదో ప్యాకేజీ టన్నెల్ ఇప్పుడు కొత్త ఆందోళనకు కేంద్రంగా మారుతోంది. మిడ్ మానేరు (రాజరాజేశ్వర జలాశయం) నుంచి మలకపేట రిజర్వాయర్ లో పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 12.5 కిలోమీటర్ల పొడవున భూగర్భ టన్నెల్ నిర్మించింది. రూ.300 కోట్ల పైచిలుకు వ్యయంతో నిర్మించిన ఈ సొరంగంపైనే ఇప్పుడు విచ్చలవిడిగా బోరు బావులు తవ్వుతుండటం భవిష్యత్తుపై అనుమానాలకు తావిస్తోంది. టన్నెల్ మార్గంపై ఇప్పటికే అనేక బోరు బావులు తవ్వినట్లు స్థానికులు చెబుతున్నారు. సాగునీటి అవసరాలు, భూగర్భ జలాల కోసం రైతులు బోర్లు వేస్తుండగా, వాటిలో చాలా వరకు టన్నెల్‌కు అత్యంత సమీపంలో ఉండటమే కాకుండా, ఇప్పటికే నేరుగా టన్నెల్ లోనే అనేక బోరు బావులు తవ్వినట్లు సమాచారం. ఈ తవ్వకాలపై సంబంధిత శాఖలు సమగ్ర పరిశీలన చేశాయా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారులు పట్టించుకోవాలి

టన్నెల్ మార్గంలో బోరు తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముందస్తు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టన్నెల్ మార్గాన్ని పూర్తిగా గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, సొరంగానికి రక్షణ పరిధిని నిర్ణయించడంతో పాటు ఆ పరిధిలో బోరు తవ్వకాలపై సాంకేతిక అనుమతులు తప్పనిసరి చేయాలని వాదనలు వినిపిస్తున్నారు. అలాగే ఇప్పటికే తవ్విన బోర్లపై నిపుణులతో పరిశీలన నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

వెంటనే బాధితులపై చర్య తీసుకోవాలి

సామాజికవేత్త గున్నాల లక్ష్మణ్

కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన తొమ్మిదో ప్యాకేజీ మలకపేట రిజర్వాయర్ టన్నెల్ మార్గం పొడవునా ఇప్పటికే సుమారు 60 నుంచి 80 వరకు బోరు బావులు తవ్వినట్లు సమాచారం. సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి, టన్నెల్ మార్గంలో జరిగిన బోరు తవ్వకాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఒకవేళ రైతులకు నష్టపరిహారం చెల్లించని పక్షంలో ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి, టన్నెల్ మార్గమంతా స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో టన్నెల్ సమీపంలో బోరు బావుల తవ్వకాలకు ప్రత్యేక సాంకేతిక అనుమతులు తప్పనిసరి చేయాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టకపోతే, టన్నల్ ప్రాంతానికి భవిష్యత్తులో పెనుముప్పు సంభవించే అవకాశం ఉంది.

టన్నాలపై బోర్లు వేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

ఇరిగేషన్ ఏఈ కదిర్

కాలేశ్వరం తొమ్మిదో ప్యాకేజ్ తన్నాలపై కొందరు బోర్లు వేశారని వారికి నోటీసులు అందజేశామని ఈ విషయమై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందజేస్తామని అన్నారు

రైతాంగానికి సాగునీరు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

అంతర్గాం, ప్రభాత వార్త :





తెలంగాణ రైతాంగానికి సరిపడా సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్య శామలం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర మంత్రులు ఐ టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, లతో కలిసి అంతర్గాం మండల పరిధిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రాజెక్ట్ లోని నీటి నిల్వను, వరద ఉధృతిని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు మాట్లాడారు. గోదావరి జలాల లభ్యత, వినియోగం పై అధ్యయ్యన చేయడానికి తమ మంత్రుల బృందం శ్రీరామ్ సాగర్, కడెం ప్రాజెక్ట్ లను సందర్శించి అక్కడ గల పరిస్థితిని పరిశీలించి ఎల్లంపల్లి కి వచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పిల్లర్స్ కుంగిపోవడం తో నీరు నిల్వ చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై చెబుతున్న మాటలన్నీ వాస్తవ దూరమని అబద్దపు మాటలతో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత లోపంతో కుంగిపోవడం తో దానిలో నీరు నిల్వ చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ ఆనకట్టల భద్రత మండలి, లిఖిత పూర్వకంగా తెలియజేసిన నేపథ్యంలో నీరు నిల్వ చేయడం లేదని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే టి ఆర్,మాజీ మంత్రి హరీష్ రావు లు ఇవేమి పట్టనట్లు ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారని అన్నారు. సాగునీటి విషయంలో తాము ఏ రోజు రాజకీయం చేయలేదని బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం వారి తప్పులను కప్పిపుచ్చు కునేందుకు ప్రతిదీ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్, కడెం, నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో నిర్మించినవేనని కాళేశ్వరం ప్రాజెక్ట్ కూడా ప్రాణహిత చేవెళ్ల లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసినదేనని పేర్కొన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హయాన్నా లో స్వర్గీయ నేత మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి తెలంగాణ లో సాగునీటి ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు విశ్నేషగా కృషి చేశారని గుర్తు చేశారు. స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే లు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, విజయ రమణ రావు, బొజ్జు,గడ్డం వినోద్ కుమార్, డాక్టర్ సంజయ్ కుమార్,మేయర్లు మహంకాళి స్వామి, దర్ని మధుకర్,నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు గుప్తా, ఎస్. ఈ. రఘునాథ్ ప్రసాద్, ఈ ఈ రవీంద్ర చారి, ఎల్లంపల్లి సర్పంచ్ గుమ్ముల మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు గుంట బాపు, చంద్రా రెడ్డి, గాదె స్రవంతి సుధాకర్,కాంగ్రెస్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పూదరి సత్తయ్య గౌడ్, మడ్డి తిరుపతి గౌడ్, సింగం కిరణ్ గౌడ్, సంఘన వేణి శేఖర్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని సమస్త రేషన్ కార్డుదారులకు వర్షాకాలం దృష్ట్యా ప్రభుత్వం ఊరట నిచ్చింది. పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్ నెలలకు సంబంధించి మూడు నెలల సన్న బియ్యాన్ని ఒకేసారి ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియ ఈ ఆగస్టు నెలలోనే కొనసాగుతుందని,కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆగస్టు 31వ తేదీలోపు తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకోవచ్చని పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీ విషయంలో కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందేలా పక్కాగా ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

ఆర్‌జి-1 ఏరియాలో బహుముఖ ప్రగతి

ఉత్పత్తి నుంచి సంక్షేమం వరకు జూలైలో వేగం

3.03 లక్షల టన్నుల బొగ్గు డిస్పాచ్..

95 శాతం ఓబీ పూర్తి

నైపుణ్యాభివృద్ధి, వైద్య సేవలు, భద్రతకు ప్రాధాన్యం

హరితహారం, మోలిక వసతులతో సామాజిక బాధ్యతలోనూ ముందంజ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం ఏరియా-1 జూలై నెలలో ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రత, వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. అన్ని విభాగాల సమన్వయంతో చేపట్టిన కార్యక్రమాలు ఫలితాన్నిచ్చాయని అధికారులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో ఏరియా నుంచి 3,03,367 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేయగా, ఓబీ తొలగింపులో 15.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.94 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 95 శాతం లక్ష్యసాధన చేశారు. ఇదే సమయంలో ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన హౌస్ బిల్డింగ్ లోన్లు, సీఎపీఆర్ఎంఎస్, టెర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాల దరఖాస్తుల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు చేపట్టారు. నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ద్వారా 14 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కల్పించారు. టాస్క్ ఆధ్వర్యంలో సోలార్ ప్యానల్ శిక్షణ, ఎంఎస్ఎంఈ ద్వారా గ్రాఫిక్ డిజైనింగ్ కోర్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ల ఎంపిక ప్రక్రియను కూడా చేపట్టారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రామగుండం ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించారు. క్యాథ్ ల్యాబ్ పనులు తుదిదశకు చేరుకుని ట్రయల్ రన్ కొనసాగుతుండగా, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం కూడా నిర్వహించారు. భద్రతా చర్యల్లో భాగంగా గనుల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై శిక్షణలు నిర్వహించారు. జీడీకే-1!!3 ఇంక్లైన్‌లో అత్యవసర సేవల కోసం కొత్త ఎస్కార్ట్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో జీడీకే-2ఏ మోరి వద్ద ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద 10 వేల మొక్కలు నాటి హరితహారానికి శ్రీకారం చుట్టారు. మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో చేవల చెరువుల పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించి స్థానిక మత్స్యకారులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేశారు. కార్మిక కాలనీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఆధునీకరణ పనుల ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుల గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనరసింహా ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి జగదీశ్వర్ రాష్ట్ర వీర శైవ బలిజ అధ్యక్షులు పెట్లోళ్ల సంగమేశ్వర్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీ రివెంట టీపీసీసీ జగిత్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ సలీం తదితరులు ఉన్నారు.

ఆలయ నూతన ఈవోకి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలయ ఈవో ప్రభాకర్ కి స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో కి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, సర్పంచ్ తొగరు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాకల అనిల్, ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, రత్నాకర్ స్వామి పాల్గొన్నారు.

చిన్నారుల భద్రతే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ధ్యేయం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: చిన్నారుల భద్రతే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ధ్యేయమని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విడుదల చేసిన ఒక అధికారిక పత్రికా ప్రకటనలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు పిల్లల భద్రతను సంపూర్ణంగా పరిరక్షించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో తప్పిపోయిన, తల్లిదండ్రులచే వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, వివిధ రకాల చిన్న పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు మరియు వీధులు, రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను ప్రత్యేకంగా గుర్తించి, వారిని రక్షించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించడం లేదా అవసరమైతే బాలల సంరక్షణ గృహాలకు తరలించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ 12 కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ, బాలల సంరక్షణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని ప్రతి డివిజన్ కు ఒక ఎస్ఐతో పాటు నలుగురు పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలు అందించారు. ఈ ఏడాది జూలై 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ 12 లో కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 278 మంది బాలబాలికలను గుర్తించి సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. ఇందులో పెద్దపల్లి జిల్లా పరిధిలో 130 మంది బాలురు, 21 మంది బాలికలు కలిపి మొత్తం 151 మంది బాలలను గుర్తించి రక్షించగా, బాలకార్మికులను నియమించిన వారిపై 11 కేసులు నమోదు చేసి 12 మందిని అరెస్టు చేసినట్లు విడమరిచి చెప్పారు. అలాగే మంచిర్యాల జిల్లా పరిధిలో 102 మంది బాలురు, 25 మంది బాలికలు కలిపి మొత్తం 127 మంది బాలలను గుర్తించి రక్షించగా, 6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్టు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గణాంకాలతో వివరించారు. ఈ సందర్భంగా బాలల హక్కులను పరిరక్షించడం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు, బాల కార్మికులుగా పనిచేయిస్తున్నట్లు, లేదా తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ 12 విజయవంతానికి నిరంతరం సహకరించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మరియు పోలీసు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.

మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా వనమహోత్సవం

విద్యార్థులు, తల్లిదండ్రులకు 1050 మొక్కలు పంపిణీ

గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ వ్యాఖ్యలు

పాఠశాలలో ఉత్సాహంగా సాగిన ప్లాంటేషన్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మొక్కలను నాటి వాటిని బాధ్యతాయుతంగా సంరక్షించడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో వనమహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉచితంగా సుమారు 1050 పూలు, పండ్లు, ఔషధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఇందులో గులాబీ, మందార, గన్నేరు లాంటి పూల మొక్కలతో పాటు జామ, సపోటా, అంజీర్, మల్బరీ, ఉసిరి, సీతాఫలం వంటి రకరకాల ఫలవృక్షాల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఈ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, వాటి ద్వారా లభించే పూలు, పండ్లను ఆనందంగా వినియోగిస్తున్నారని తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. తల్లిదండ్రుల నుండి లభిస్తున్న ప్రోత్సాహమే ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు తమకు ఎంతో స్ఫూర్తినిస్తోందని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజని దేవి మాట్లాడుతూ పిల్లలను చిన్నప్పటి నుంచే ప్రకృతితో మమేకం చేయాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. వర్షాకాలం మొక్కలు నాటడానికి అత్యంత అనుకూలమైన సమయం కావడంతో ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి విద్యార్థి తమకు ఇచ్చిన ఒక మొక్కను తప్పకుండా నాటి, దానిని కంటికి రెప్పలా సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. "పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికుల, పర్యావరణ ప్రేమికుల ప్రశంసలను అందుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తాము అందుకున్న మొక్కలను ప్రేమతో నాటి, వాటి ఎదుగుదలకు నిరంతరం బాధ్యతగా సంరక్షిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు, వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సూచించారు. శనివారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ గతంతో పోలిస్తే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని తెలిపారు. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. సేవల ప్రమాణాన్ని మరింత పెంచేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను నిరంతరంగా కొనసాగించాలని, శస్త్రచికిత్సలకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతి, అత్యవసర మందుల కొనుగోలు, స్పెషలిస్ట్ వైద్యుల నియామకం, ఆరోగ్యశ్రీ బడ్జెట్ సమకూర్చడం, నూతన భవనంలో సీటీ స్కాన్ యంత్రం ఏర్పాటు వంటి అంశాలపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 36 వారాలు దాటిన గర్భిణులను ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించకుండా ఆసుపత్రిలో చేర్చుకోవాలని ఆదేశించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తపస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు

హైదరాబాద్ లో తపయి స్ ఆధ్వర్యంలో మహా ధర్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నాలో ప్రసాద్ రావు మాట్లాడుతూ 6 డీఏ లు వెంటనే విడుదల చేయాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్ సీ ని తక్షణమే ప్రకటించాలని కోరారు. సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను అమలు చేయాలని, మోడల్ స్కూల్, కేజీబీ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వ కార్యక్రమాలను స్తంభింపజేస్తామని ప్రసాద్ రావు, తపస్ సభ్యులు హెచ్చరించారు.ఈ ధర్నాలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్, రాష్ట్ర బాధ్యులు బోనగిరి దేవయ్య, మల్లాల్ రావు, అందే శివప్రసాద్, జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల అధ్యక్షులు ఆయిల్ ఐలేని నరేందర్ రావు, జిల్లా బాధ్యులు ప్రేమ్ కుమార్, రమేష్, బండి మహేష్, మహిళా కన్వీనర్ భాగ్యలక్ష్మి , వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సహా తపస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

సి.హెచ్.శరత్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా పనిచేసిన బి.నారాయణ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి.హెచ్.శరత్ కుమార్ అదనపు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు శరత్ కుమార్ శనివారం జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యారంగ బలోపేతానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, ఉత్తమ ఫలితాల సాధనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారుఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రులతో కలిసి కడెం ప్రాజెక్టు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కడెం ప్రాజెక్ట్ నీటి మట్టాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు,వివేక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్ జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.



నిరుపేద వర్గాలకు ప్రభుత్వం అండ

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

జగిత్యాలలో వైద్య సదుపాయాల విస్తరణకు కృషి

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్..



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉన్నదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 80లక్షల60 వేల రూపాయల విలువగల చెక్కులను శనివారం పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి తో బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూత...రాష్ట్రం లో అత్యధిక సీఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల కు మంజూరు కు కృషి చేస్తా...రాష్ట్రంలో జిల్లా నడిబొడ్డున ఉన్న ఏకైక మెడికల్ కళాశాల జగిత్యాల.మెడికల్ కళాశాల కు అవసరమైన 600 పడకల కన్నా జగిత్యాల మెడికల్ కాలేజీ కి మాత్రం 800 పైగా పడకలు అందుబాటులో ఉండనున్నాయి.డిప్లమా ఇన్ ఈసీజీ, డయాలసిస్ ట్రైనింగ్ పారామెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.నర్సింగ్ కళాశాల తో స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నారు.వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు మాతా శిశు ఆసుపత్రి ప్రారంభం నాడు మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నీ ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది...రాష్ట్రంలో ఏకైక ట్రామా సెంటర్ జగిత్యాలకు మొదటిది రానుంది.రాష్ట్రం ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం జరిగింది.పాత బస్టాండ్ లో ట్రామా ,వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం..ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పెంచాం.పారామెడికల్ కోర్సులు ఇంకా పెంచుతాం..ట్రామా సెంటర్ ఏర్పాటు తో రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స అంది ప్రాణాపాయం తప్పుతుంది అన్నారు.జగిత్యాల లో వైద్య సదుపాయాల విస్తరణ కోసం కృషి చేస్తున్న అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్ ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ముజీబ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,నాయకులు సమీండ్ల శ్రీనివాస్, అడువల లక్ష్మణ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, కౌన్సిలర్ లుఅరవ లక్ష్మీ రాజు,దయల చంద్ర కళ శంకర్,జిల్లా,పట్టణయూత్ అధ్యక్షులు భీరం రాజేష్ ,శరత్, కౌన్సిలర్ లు,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఫిజికల్ అండ్ నోడల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త

ఇంటిగ్రేటెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ జిల్లా నోడల్ ఆఫీసర్ గా ఓల్డ్ హై స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఒడ్నాల శ్రీనివాస్ ఎంపికైన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము అభినందించి జిల్లా క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పేట అధ్యక్ష,కార్యదర్శులు, నవీన్ , అశోక్,పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్ణ ప్రసాద్, కార్య దర్శి చక్రధర్ రావు,పిడి లు నాయక్,సాగర్, వేణు , భాస్కర్, అరుణ్ రమేష్ ,లు పాల్గొన్నారు.



గంజాయి విక్రయించినఇద్దరు నిందితులకి 7 సంవత్సరాల

కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/-జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:గంజాయి సరఫరా మరియు అమ్మకానికి పాల్పడిన నిందితులు ఎ 1 బోదసు సతీష్ (20), ఒడ్డెలింగాపూర్ గ్రామం, ఎ 2 బెక్కం రేవంత్ (22), అంతర్గం గ్రామం కి చెందిన వ్యక్తుల పై రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10,000/ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.కేసు వివరాలు: 31102023 తేదీ సాయంత్రం 4.30 గంటల సమయంలో, రాయకల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం సమీపంలోని ఎస్సార్ఎస్పీ కాలువ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, జగిత్యాల వైపు నుంచి రాయకల్ వైపు వస్తున్న హోండా యాక్టివా (నంబర్: గిళీ2136429) పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. అవాహనాన్ని ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా, నిందితులు పారిపోయేందుకు యత్నించారు. అయితే పోలీసులు వెంటాడి కొద్ది దూరంలో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు బోదసు సతీష్ మరియు బెక్కం రేవంత్ గుర్తించారు వారి వద్ద ఉన్న సంచులను పంచుల సమక్షంలో తనిఖీ చేయగా మొదటి నిందితుడి వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచిలో 1.050 కిలోల డ్రై గంజాయి, రెండో నిందితుడు వాహనం డిక్కీలో దాచిన మరో సంచిలో 510 గ్రాముల డ్రై గంజాయి లభ్యమైంది. విద్యుత్ తూకం యంత్రంతో గంజాయిని తూకం వేయగా మొత్తం 1.560 కిలోలు (1.56 కిలోలు) ఉన్నట్లు నిర్ధారించారు.మాదకద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం నిందితులు వద్ద ఉన్న గంజాయిని ,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసిన అప్పటి ఎస్.ఐ అజయ్, జగిత్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు.దర్యాప్తు సందర్భంగా సేకరించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, స్వాధీనం చేసిన వస్తువులు, ఫోరెన్సిక్ నివేదికలను గౌరవ న్యాయస్థానంలో సమర్పించడంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం నేడు గౌరవ 1వ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి నిందితులని దోషిగా నిర్ధారించి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.10,000/ జరిమానా విధించారు.

జగిత్యాలలో గంగమ్మ తల్లి బోనాల జాతర

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర సంఘం సభ్యులు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధల మధ్య కొబ్బరికాయ కొట్టి జాతర వేడుకలను ప్రారంభించారు.గంగపుత్రులు తమ సంప్రదాయ వృత్తికి ప్రతీకగా చేపలు పట్టే పెద్ద వలను ప్రత్యేకంగా అలంకరించి ప్రదర్శించగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని భక్తి గీతాల నడుమ ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు. ర్యాలీ ప్రధాన రహదారుల గుండా సాగుతూ డీజే సౌండ్స్, డప్పు కళాకారుల విన్యాసాలు, సంప్రదాయ నృత్యాలతో సందడి చేసింది. అలాగే చేపల వేటలో ఉపయోగించే పరికరాలు, సంప్రదాయ చేపల వేట విధానాలను ప్రతిబింబించే ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల జాతర పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అమ్మవారికి పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన బోనాలను అమ్మవారి ప్రసాదంగా గంగపుత్రులు స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన గుమ్మడి నరసయ్య

ఇల్లందు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

సింగరేణిలో 2017-18 సంవత్సరంలో పదవీ విరమణ చేసిన సుమారు 3,200 మంది కార్మికులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, టీయూసీఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి, మాజీ కార్మికుడు అహ్మద్ ఖాన్ శనివారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2017-18లో పదవీ విరమణ చేసిన కార్మికులకు గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఒక్కో కార్మికుడికి రావాల్సిన సుమారు రూ.10 లక్షల వరకు గ్రాట్యుటీని సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ చెల్లించలేదని తెలిపారు. అదే కాలంలో పదవీ విరమణ చేసిన అధికారులకు గ్రాట్యుటీ చెల్లించినప్పటికీ, కార్మికులకు మాత్రం బకాయిలు నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ పార్క్ ఏరియా ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఈ నెల 3వ తేదీన మంత్రి పర్యటనకు రంగం సిద్ధం

బహుళ పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి పర్యటన

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిపల్లి రామగిరిఖిల్లా ప్రాంతంలోని ఇండస్ట్రియల్ పార్క్ ఏరియా ను శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ నెల 3వ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బహుళ పరిశ్రమల ప్రతినిధులతో ఈ ప్రాంతంలో పర్యటించనున్నారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఆధ్వర్యంలో భూసేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు సుముఖంగా ఉన్నారు. ఈ క్రమంలో పలువురు ప్రతినిధులతో ఈ ప్రాంతంలో పర్యటించనున్న దృష్ట్యా ముందస్తుగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపీరావు, ఆర్డీఓ కాసబోయిన సురేష్, తహసీల్దార్ పర్నంది సుమన్, మంథని డిఎల్ పిఓ మారుపట్ల కొమురయ్య, ఎంపీఓ మూలసమ్మిరెడ్డి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్, చీఫ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, జోనల్ మేనేజర్ మహేశ్వర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సృజన్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రెహమాన్, ఆర్ఐ కె.మహేష్, సెక్రటరీ గంగుల సంతోష్, జిపిఓ పేరుక వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, కండె పోశం, బోగే సతీష్, పబ్బ మొగిలి, తన్నీరు ప్రదీప్, పిట్ల శేఖర్, బోగే ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్‌ల పంపిణీ

బోయిన్ పల్లి ,(ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలం లోని నీలోజీ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గారి తల్లి తాళ్లపల్లి లక్ష్మీ 4 నాలుగవ వర్ధంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జ్ఞాపకార్థం నోట్ బుక్ లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా మంత్రికి వినతి పత్రం అందజేత

బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సువీన్ యాదవ్

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త)



బోయినపల్లి మండల కేంద్రంలోని క్రీడాకారులు, యువత చిరకాల స్వప్నమైన మినీ స్టేడియం నిర్మాణానికి మార్గం సుగమం అవుతోంది. రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మన బోయిన సువీన్ యాదవ్ కలిసి వినతి పత్రం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేక శ్రద్ధ, నిరంతర కృషితో బోయినపల్లి మండల కేంద్రానికి నూతనంగా మంజూరైన మినీ స్టేడియానికి ఇప్పటికే ఫైనాన్షియల్ అప్రూవల్ లభించి ఉన్నందున, పనుల ప్రారంభానికి సంబంధించి తక్షణ అనుమతులు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మన బోయిన సువీన్ యాదవ్ , మొగులోజీ రజినీకాంత్ , ,బోయిని వేణు యాదవ్ , కొలుపుల అనిల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

రామగిరి ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలనిసర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను గ్రామ సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధం, వీధి దీపాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజలతో చర్చించి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించే దిశగా తీర్మానాలు చేశారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లి ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్పు మహేందర్,కార్యదర్శి ప్రదీప్,లైన్ మెన్ ఆకుల శ్రీనివాస్,ప్రాథమిక ఆరోగ్య శాఖా డా,,దేవేందర్,ఏఈ ఓ అరవింద్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ఇంటి గోడ పగుళ్లు

బాధితుడిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలి

రామగిరి ప్రభాతవార్త గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఇంటి గోడ పగుళ్లు ఏర్పడి కొంచెం ఒక పక్కకు ఒరిగింది. వివరాల్లోకి వెళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన నల్లూరి లింగయ్య కు సంబంధించిన ఇల్లు గోడ మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు క్రాక్ లు ఏర్పడి ఒక పక్కకు ఒరిగింది. బాధితుడు లింగయ్య చెప్పిన వివరాల ప్రకారం గత నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగా నిర్మించిన కిచెన్ గోడ ఇలా వర్షాలకు పగుళ్లు ఏర్పడడంతో ఆయన మానసిక వేదన గురయ్యాడు. దీంతో ఆయనకు దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. రెక్కాడితే గాని, డొక్కాడని పేద రజక వర్గాన్ని చెందిన బాధితుడి లింగయ్య ను ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాడు.

రిజర్వేషన్ రద్దు చేస్తే బహుజన మహిళ భవిష్యత్తు అంధకారం

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త)

రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కును కాపాడుకుందాం అని తెలంగాణ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు కొంతమంది రిజర్వేషన్లు తీసేయాలని మాట్లాడుతున్నారు దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజ్యాంగం ఏం చెప్తుందంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 14, 15(3),15(4), 16(4), 243 దీ, 243 గి ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం రాష్ట్ర బాధ్యత. సుప్రీంకోర్టు ఇందిరా సహాని 1992 కేసులో కూడా చెప్పింది అందరినీ ఒకేలా చూడడం సమానత్వం కాదు వెనుకబడిన వారిని సైతం ముందుకు తీసుకురావడమే నిజమైన సమానత్వం. రిజర్వేషన్ అనేది దయ కాదు ఇది 100 సంవత్సరాల సామాజిక అన్యాయానికి పరిష్కారం. బీసీ మహిళలు రెండు రకాల వివక్ష అంటే కుల వివక్ష , లింగ వివక్ష రెండు కలిసిన వర్గం. రిజర్వేషన్ వలన ఈరోజు మన పిల్లలు డాక్టర్ లాయర్ టీచర్ అవుతున్నారు. పంచాయతీలో 33 శాతం మహిళా రిజర్వేషన్ వలన 40 శాతం సర్పంచ్లు ఎంపీటీసీలు బీసీ మహిళలే ఉన్నారు. రిజర్వేషన్ లేకపోతే ఈ ప్రాతినిత్యం మొత్తం జీరో శాతంకి వెళ్లిపోతుంది .

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

సిరిసిల్ల అర్జున్ ప్రభాత వార్త:జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పోలీసు యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల పాటు (ఆగస్ట్ 1 నుండి ఆగస్ట్ 31 వరకు) జిల్లావ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈ నిబంధనల ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు మరియు సమావేశాలు నిర్వహించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా డీజే ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు వెల్లడించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చే ఏ విధమైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు యంత్రాంగానికి అన్ని వర్గాల ప్రజలు, సంఘాల నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.ఎం లు

రామగిరి ప్రభాతవార్త



జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలనురామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధు సూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వరరావు శనివారం జీ.యం కార్యక్రమంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు.రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ జూలై నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 2.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.95 లక్షల టన్నులు అనగా 85 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ షావల్స్, ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 21.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 21.06 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 100 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.68 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూలై నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.18 లక్షల టన్నులు అనగా 394 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.76 లక్షల టన్నులు అనగా 38 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.జూలై మాసంలో అధిక వర్షాలు కురిసి నందున ఉత్పత్తిలో కొంత వెనుకపడ్డామని, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తూచ తప్పక పాటించాలని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.అనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు జూలై నెలలో నిర్దేశించిన 15,300 టన్నుల లక్ష్యానికి గాను 15,777 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 4వ ప్యానల్ తయారీ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ఉద్యోగులందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఐ ఇ డీజీఎం బి.టి.మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం యం.డి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



వేములవాడ, ప్రభాతవార్త:ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడలోని తిప్పాపూర్ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద శనివారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో కార్మికులతో తనకు ప్రత్యేకమైన ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కంటతడి పెట్టుకుంటూ తమ ఆవేదన వ్యక్త పరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఎలక్ట్రికల్ ఆటోలు వేములవాడకు వస్తే తమ బతుకులు రోడ్డున పడతాయని, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఎలక్ట్రికల్ ఆటోలను ఇక్కడ ఇవ్వకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి దేవునూరు శ్రీనివాస్, సిఐ వీరప్రసాద్, ఎంవిఐ వంశీధర్, ఎస్ఐ సముద్రాల రాజు, ఇతర ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు ఫ్రెండ్ షిప్ డే వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం జమ్మికుంట ఒకేషనల్ కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్



షేక్ అబ్దుల్లా, అన్నబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్ పాల్గొని పిల్లలకు స్నేహితుల దినోత్సవ ఉద్దేశం, భవిష్యత్తులో పిల్లలు చెడు స్నేహాలు చేయకుండా చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెడు స్నేహాన్ని వీడి మంచి స్నేహాన్ని స్వీకరించాలని పిల్లలకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సమ్మయ్య, సతీష్, అనిల్, రాజకుమార్, మోలిక, మోనిక పాల్గొన్నారు.

నర్సింగ్ సిబ్బంది సస్పెన్షన్ రద్దు చేయాలి

లేదంటే విధులను బహిష్కరిస్తాం

సీనియర్ నర్సింగ్ అధికారి దుర్గా లోకేశ్వరి

కమలాపూర్: ప్రభాత వార్త

.బన్సువాడ ప్రాంత ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితం ఐదుగురు బాలింతలు అస్వస్థతకు గురైన ఘటనలో నర్సింగ్ సిబ్బందిపై నేరుగా సస్పెన్షన్ వేటు వేయడం తగదని సీనియర్ నర్సింగ్ అధికారి దుర్గా లోకేశ్వరి మండిపడ్డారు. శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నర్సింగ్ సిబ్బంది నిరసన తెలిపారు. ఈ నిరసనకు ఆసుపత్రి అధికారి డాక్టర్ చందు నాయక్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ



సందర్భంగా దుర్గా లోకేశ్వరి మాట్లాడుతూ, బాలింతల ఘటనకు సంబంధించి విచారణ చేయకుండా, కారణం అడగకుండా నర్సింగ్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిబ్బంది వైపు నుండి ఏదైనా పొరపాటు జరిగితే ముందుగా వివరణ కోరి, మెమో ఇవ్వాలి కానీ నేరుగా సస్పెన్షన్ చేయడం సరికాదని ప్రశ్నించారు.ఇలాంటి నిర్ణయాల వల్ల నర్సింగ్ వృత్తిలోకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో వైద్యులు రవి, అపర్ణ, స్వప్న, ప్రణీత, స్నేహ, వరుణ్ మాధవ్, ప్రవణ్య, నర్సింగ్ సిబ్బంది స్వప్న, నెబ్లా, సరిత, సుమన్, షీబా, అనిత కుమారి, అనిత, కళ్యాణి, బ్యూలా సులోచన, రజిత, మండల అధికారి సుశ్రిత, జూనియర్ సహాయకుడు శివ కార్తీక్, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు రాజేందర్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

భూభారతి ఆపరేటర్ల పరిస్థితి ఆగమ్య గోచరం.....

ఉద్యోగ భద్రతపై ఆందోళన చెందుతున్న ఆపరేటర్లు.....

15 నెలలుగా జీతాలు లేక అవస్థలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

మండల కేంద్రాల్లోని తహసిల్దార్ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న భూభారత ఆపరేటర్ల పరిస్థితి వారి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైంది. వారిని దశలవారీగా తొలగించేందుకు ఉన్నతాధికారులు చర్యలు మొదలుపెట్టినట్లు తెలుస్తుంది. ఎన్నో ఏళ్లుగా తాత్కాలిక ఉద్యోగాలకే పరిమితమై శాశ్వత ఉపాధి పై ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు ఒక్కసారిగా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించిన ఆపరేటర్లకు ఎన్నికల విధులు



మొదలుకొని ప్రభుత్వం అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించిన ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా విధులనుండి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా అవుట్సోర్సింగ్ విధానంలో రెవెన్యూ శాఖకు సేవలందిస్తున్న ఆపరేటర్లు కంప్యూటర్ ఆధారిత రికార్డుల నిర్వహణ దరఖాస్తుల ప్రాసెసింగ్, రిజిస్ట్రేషన్ సేవలు, ఎన్నికల విధులు, ప్రత్యేక ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. గతంలో వీరి సేవలు అవసరమని అధికారులే నివేదికలు పంపిన ఇప్పుడు వారిని కొనసాగించవద్దన్న నిర్ణయం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. దశాబ్దాలుగా సేవలందిస్తుంటే తమకిచ్చే గౌరవం ఇదేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లకు గతేడాది నుంచి ఇప్పటివరకు సుమారు 15 నెలల వేతనాలు బకాయి ఉన్నట్లు తెలుస్తుంది. వేతనాలు చెల్లించకుండా విధులు చేయించుకున్న ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగాల నుంచి తప్పించేందుకు సిద్ధమవడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు జీతాలు లేక మరోవైపు ఉద్యోగ భద్రత లేక కుటుంబాలను ఎలా పోషించాలో అర్థం కావడంలేదని ఆవేదన చెందుతున్నారు. న్యాయంగా రావాల్సిన వేతనాలు రాక ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని వాపోతున్నారు. వేతన బకాయిలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సేవలను యధావిధిగా కొనసాగించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు.

కానిపర్తి శివారులో కొండచిలువ సురక్షితంగా పట్టివేత

కమలాపూర్: ప్రభాతవార్త.!!

కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామ శివారులోని ఒక వ్యవసాయ పొలం దగ్గర పెద్ద కొండచిలువ సంచరిస్తుండడాన్ని గమనించిన రైతులు వెంటనే అటవీశాఖ వారికి సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ సెక్షన్ అధికారి స్వప్న ఆధ్వర్యంలో బీట్ అధికారి అశోక్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎలాంటి నష్టం జరగకుండా అతి జాగ్రత్తగా కొండచిలువను పట్టుకుని బోనులో ఉంచారు. అనంతరం దానిని హన్మకొండలోని జంతు ప్రదర్శనశాలకు తరలించారు.ఈ సందర్భంగా సెక్షన్ అధికారి స్వప్న మాట్లాడుతూ, అడవి ప్రాంతాలకు దగ్గరగా ఉన్న ఊర్లలో ఎప్పుడైనా అడవి జంతువులు కనిపిస్తే భయపడకుండా వెంటనే అటవీశాఖకు తెలియజేయాలని కోరారు. వన్యప్రాణులను ఎవరూ కొట్టడం గాని, చంపడం గాని చేయవద్దని, అవి కూడా ప్రకృతిలో ఒక భాగమని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే వన్యప్రాణులను కాపాడగలమని తెలిపారు.



భాద్యతలు స్వీకరించిన నూతన అదనపు ప్రిన్సిపాల్.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు ప్రిన్సిపాల్ గా జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కుమార్ శనివారం భాద్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ రాజిరెడ్డి గత నెల 31 న పదవి విరమణ పొందారు దీంతో ఇక్కడ స్థానం ఖాళీకావడముతో నాకు భాద్యతలు అప్పగించినట్లు జమ్మికుంట ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరములో ప్రవేశానికి ఆగస్టు 15 వరకు ఉన్నందున,అడ్మిషన్ పొందని విద్యార్థులు ప్రవేశం పొందాలని విజ్ఞప్తి చేశాడు.భాద్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ ను అధ్యాపకులు ఘనంగా శాలువాతో సన్మానించారు

ఘనంగా కేంబ్రిడ్జ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవం..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని క్రేబ్రిడ్జి పాఠశాలలో ముందస్తు స్నేహితుల దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్నేహానికి వయసుతో,ప్రాంతంతో, కులంతో,మతంతో పని లేదన్నారు. కష్టాల్లో సుఖాల్లో సమానంగా పాలుపంచుకునే వాడే నిజమైన స్నేహితుడ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, చందన, సువర్ణ, మోనిక, మంజుల, నర్మద, అపర్ణ, శ్రీ మహి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల అంగడి ప్రారంభం

సర్పంచ్ జంగ శిరీష

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఆవరణం లో శనివారం రోజున సర్పంచ్ జంగ శిరీష, పాలక వర్గంతో కలిసి



కూరగాయల అంగడి ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో భాగంగా ఈ కూరగాయల అంగడిని ప్రారంభించడం జరిగిందని, గ్రామం లో కూరగాయల పంటలు పండించే రైతులు ఎక్కువ గా ఉన్నారని ఫలితంగా వారికి ఆర్థిక భరోసా దెవలప్ అవుతుందని అన్నారు. ప్రజలు కూరగాయల కోసం ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి తప్పుతుందని అన్నారు. ప్రతి శనివారం కూరగాయల అంగడి ఏర్పాటు పై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫ్యాక్స్ చైర్మన్ జంగా రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు దిలీప్, రాజాకృష్ణ, ప్రియాంక, ప్రమీల, మంజుల, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సంపత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి

గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ జేఏసీ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు సహకరించాలని గూడూరు మండల ఉద్యమ కళాకారుల సంఘం నాయకుడు పెరుమాళ్ళ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ జేఏసీ చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణకు శనివారం వినతి పత్రం అందజేశారు. జేఏసీలకు అనుసంధానంగా ఉంటూ వారి ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలన్న తపనతో కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేశారన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కష్టపడ్డారన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ముందు వరుసలో నిలిచిన ఉద్యమ కళాకారులకు ఈ ప్రజా ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో ఉద్యోగం అవకాశం కల్పించి మిగతా కళాకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందెందుకు ఉద్యమకారుల కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాంకు తెలియజేసి ఆనాడు జేఏసీకి వెన్నంటి ఉన్న కళాకారులకు పారదర్శకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని మానుకోట జేఏసీ చైర్మన్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.